చందా వివరములు
ఆంధ్ర పత్రిక
(అదివారపు సంచికతో సహా)

	రు.	అ.	పై.
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు నెలల చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

THE BEST IN THE WORLD!
THE LIFCO'S
BIG
LETTER-WRITER
with Legal Forms & Good English
2700 Topics & 1068 Pages.
Price Rs. 6-14. By Post: Rs. 8-8
THE LITTLE FLOWER CO., MADRAS 17 OF M. DAMODARAM & CO., APPAH BLDGS., MADRAS 1 OF HIGGINBOTHAMS LTD., MADRAS 2 OF THEIR RY. STALLS OF H. O. & BRANCHES OF VENKATRAMA & CO.

319410

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 234 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 27-11-1956 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

ప్రమాదాల ఫలితంగా రైల్వేమంత్రి రాజీనామా

మంచి సూత్రమని ప్రధాని భావం

అరియలూరు సంఘటనపై న్యాయ విచారణ

న్యూఢిల్లీ, నవంబరు 25: అరియలూరు రైలు ప్రమాదం కారణంగా, రైల్వేమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి రాజీనామా సమర్పించారు.

వీరి రాజీనామాను ఆమోదించవలసినదిగా రాష్ట్రపతికి సిఫార్సు చేస్తానని యివాళ లోక్‌సభలో ప్రధాని నెహ్రూ వెల్లడించారు.

అయితే యితర ఏర్పాట్లు జరిగేవరకు తమ పనిని కొనసాగించవలసినదిగా శ్రీ శాస్త్రిని కోరుతానని శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీ నెహ్రూ యింకా యీ విషయంగా చెప్పారు. "రాజ్యాంగరీత్యా యీ విషయంలో మనం ఒక నిర్దుష్ట విధానాన్ని రూపొందించాలి. మన్ను విరిగి మీదపడ్డప్పటికీ తలవంచకుండా అదే మార్గాన్ని అనుసరిస్తున్నామని, ఎవరూ అనుకోకూడదు

"ఈ అంశంపైఅతి కష్టంమీద ఒక నిర్ణయానికి రావటం అయింది

రాత్రల్లా ఆలోచించిన మీదట శ్రీ శాస్త్రి రాజీనామా పార్లమెంటు సభ్యులకు తెలియజేస్తే బాగా ఉంటుందని అనుకున్నాను. రైల్వేమంత్రి రాజీనామాను ఆమోదించవలసినదిగా రాష్ట్రపతికి సిఫార్సు చేస్తాను.

"క్రిందటివారి మహబూబ్ నగరం సమీపాన జరిగిన ప్రమాదం సంభవించినప్పుడే శ్రీ శాస్త్రి, రాజీనామా చేస్తానని అన్నారు. అయితే అప్పుడు దాన్ని ఆమోదించలేదు.

"రాత్రి, మళ్లీ తమ రాజీనామాను ఆమోదించవలసినదిగా శ్రీ శాస్త్రి కోరారు. అరియలూరు రైలు ప్రమాదానికి బాధ్యత తమదేనని పేరు భావించటంవల్ల యీ విధంగా కోరటం జరిగింది.

"వీరి రాజీనామాలేఖ అందినప్పిమ్మట నేను శ్రీ శాస్త్రితో మాట్లాడాను. విషయాన్ని యావత్తూ పరిశీలించిన మీదట వీరి రాజీనామాను ఆమోదించటమే ఉత్తమమార్గమని నిర్ణయానికి వచ్చాను. కొట్టి రైల్వేమంత్రి రాజీనామాను ఆమోదించవలసినదిగా మనం రాష్ట్రపతికి సలహాయిచ్చటం ఉత్తమంగా ఉంటుంది. దీన్నిబట్టి యీ ప్రమాదానికి బాధ్యత వీరికి అంటగడుతున్నట్లు భావించకూడదు.

"శ్రీ శాస్త్రిపట్ల నాకు అపరిమిత మైన గౌరవభావం ఉన్నది. ముందు కూడా మనం అంతా స్నేహభావంతో

5 వ పేజీ 7వ కాలం చూడుడు

రాధా కృష్ణన్‌కు భార్యావియోగం

హృద్రోగంవల్ల హఠాన్మరణం

మద్రాసు, నవంబరు 26: భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గారి భార్య శ్రీమతి శివకామమ్మగారు నేటి ఉదయం 5-45 లకు హఠాత్తుగా తమ 64 వ యేట పరమపదించారు

ఆర్టీబుర్న ఈమెకు కొద్దిరోజుల క్రితం బ్రాంకైటిస్ అనే హృద్రోగం సంక్రమించింది. అతివ్యాధి అధికంగా ఉండి, ఈ మధ్య బాగా తేరుకున్నారు. కాని ఇవ్వాళ హఠాత్తుగా మరణించారు.

ఈ వార్త ఉపరాష్ట్రపతికి ఫోనుమీద ఆ వెంటనే తెలియజేశారు. ఆయన ఢిల్లీనుంచి, అక్కడే పనిచేస్తున్న మరొకనితోనే సహా ప్రత్యేక విమానంలో బయలుదేరి వస్తున్నారం డాక్టర్ రాధాకృష్ణన్ గారి కోడలుడు

(5 వ పేజీ కాలం 8 చూడుడు)



అరియలూరు రైలుప్రమాదం: ఇంజను ధూమలో మూసుకుపోయింది. రైలు పెట్టెలు అగ్నిపుల్లలైపోయాయి.



భారత్‌లో కాశ్మీర్ కలయిక

జరిగిపోయిందని అట్లీ ప్రకటన

ప్రజాస్వామ్యపాలన సాగుతున్నందుకు హర్షం

న్యూఢిల్లీ, నవంబరు 25: "కాశ్మీర్ భారతదేశంలో చేరిపోయినట్లే" నంటూ ఎరల్ అట్లీ ఈనెల 20 వ తేదీనాడు ఈవినింగ్‌స్టార్ అనే పత్రికలో ఒక వ్యాసాన్ని వ్రాశారు.

కాశ్మీర్ భారతదేశంలో చేరిపోవడానికి నిశ్చయించుకుంది అ కాశ్మీర్ లో ప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామికమైంది అక్కడ స్థానిక స్వపరిపాలన సమర్థంగా సాగుతోంది అని కూడా ఆయన ఇందులో అన్నారు.

భారతప్రధానితోను, పాక్ ప్రధానితోను కాశ్మీర్‌ను గూర్చి చర్చలు జరిపిన అనంతరం ఆ సంస్థానాన్ని చూచి అసలు పంగతి ఏమిటో తెలుసుకోవాలని నేను పరితాపపడ్డాను. కాశ్మీర్ లో నేను ముఖ్యమంత్రి శ్రీ బక్షీ గులాం అహ్మద్‌తో కుంతసేపు జరిపాను. అతని పదవులతో మాట్లాడాను. పూర్వం వున్న అస్థిమిత భావం ఇప్పుడు కాశ్మీర్ లో ఎక్కడా కన్పించదు. పాకిస్తాన్ ఆక్రమణలో వున్న కాశ్మీర్ భూభాగం తప్ప తక్కిన సంస్థానమంతా ఎంతో కన్నులపండువుగా వుంది. ఇప్పటి ఈ విధివిధ స్థిరమైపోయినట్లేనని నేను భావిస్తున్నాను.

కాశ్మీర్ లో అంతా అభివృద్ధి కార్యక్రమాలలో నిమగ్నులై వున్నారు. విద్య ఎంతగానో అభివృద్ధి పొందుతోంది. నేను ఒక పాఠశాలలను చూశాను. అక్కడా 600 మంది విద్యార్థినులు వున్నారు. ఆస్పత్రులను కూడా ఎన్నింటినో చూచాను. సమాజ సేవా కార్యక్రమాలు బహుళంగా సాగిపోతున్నాయి. ఇవి అన్నీ మన్ను ముగ్ధుణ్ణి చేశాయి

కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు పనూ చేశం జరుగుతూ వుండగా నేను అక్కడి వెళ్ళాను. కాశ్మీర్ లో వున్నంతి మత సామరస్యం భారతదేశంలో మరి ఎచ్చటా లేదని అక్కడ అంతా వాళ్ళే చెప్పారు. మాళోలిందు చేశారు. దానికి 1500 మంది డాకాఅతిథులు వచ్చారు అన్ని మతాలవారు వారిలో వున్నారు ఎంతో సలాహాగా వున్నారు.

కాశ్మీర్ కార్మిక సాయకులను కూడా నేను కలుసుకున్నాను అక్కడి కార్మిక కోద్యమం ఎంతో సీమమైంది.

కాశ్మీరులోయా ప్రతిపక్షప్రభావంపైన సౌకర్యాలు జరుపుతున్నారు ప్రభుత్వంఎంతో మంచిగా పనిచేస్తోంది.

నేను చూసిన దాన్ని బట్టి యీ ఇక్కడ ప్రభుత్వం సమర్థంగా పాలిస్తోందని తేలిపోతోంది. అంతా ప్రజాస్వామిక పద్ధతులలో వుంది. గ్రామ పంచాయితీలు స్థానిక స్వపరిపాలన వుంది కాశ్మీర్ భారతదేశంలో చేరిపోయినట్లేనన్న భావం బాగా కల్గింది." అని అట్లీ అన్నారు.

కాశ్మీర్ ప్రధాని ప్రకటన

శ్రీనగర్‌కు 40 మైళ్ళదూరంలో వున్న హంద్వారా అనే పట్టణ బ్రహ్మాండమైన బహిరంగసభలో మాట్లాడుతూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ బక్షీ కాశ్మీర్ భారతదేశంలో చేరిపోయినట్లేనని, ప్రపంచంలో ఎవ్వరు ఇక తమ అనుబంధాన్ని విడదీయలేరని స్పష్టంచేశారు. భారతదేశంలో చేరినందువల్ల మేమం పొందుతున్నాము అన్నారు. కాశ్మీర్ ధనిక రాష్ట్రాన్ని తేల్చడానికి జనవాక్యగ్రహణం జరగాలన్న వాదాన్ని శ్రీ బక్షీ ఈ సందర్భంలో గట్టిగా ఖండించారు. ఇప్పుడు ఇక ఆ జనవాక్యం అవసరపడదు అన్నారు.

జపాన్‌లోని బ్రిటిష్ సైన్యాల నిర్గమనం

క్యూరె (దక్షిణ జపాన్), నవంబర్ 25: జపాన్‌లోని ఆఖరు జట్టు బ్రిటిష్ సైనికులు శెనివారం అనే యుద్ధనౌకలో స్వదేశానికి వెళ్లిపోయారు.

వీరి నిష్క్రమణతో కామన్వెల్త్‌తో జపాన్‌కు 11 సంవత్సరాలుగా ఉన్న సంబంధం తీరిపోయింది.

బ్రిటిష్ సైనికులను వివాహం చేసుకున్న 18 మంది జపాన్ మహిళలు కూడా బ్రిటన్‌కు వెళ్లిపోయారు.

హంగరీ కార్మిక అభ్యర్థనలు

సంప్రదింపులకు ప్రభుత్వ సమ్మతి

వియన్నా, నవంబరు 25: బుడాపెస్టు కార్మిక సమితి కోర్కెలు ప్రతిపదికగా వారితో రాజీ సమాలోచనలకు హంగరీ ప్రధానమంత్రి శ్రీ కాదార్ ఆమోదించారు.

ఆ సమితి కోర్కెలు ఇవి. (1) ఇమ్రి నాజ్ తిరిగి ప్రధానమంత్రి కావాలి (2) స్వతంత్రమైన ఎన్నికలు జరగాలి. (3) రష్యాబలాలు వెళ్లిపోవాలి.

నాజ్ ఏమైనట్లు!

అయితే శ్రీ నాజ్ ఎక్కడవున్నది ఇంకా తెలియడంలేదు. ఇతణ్ణి రష్యనులు ఎత్తుకుపోయారని యుగోస్లావ్‌లు అంటున్నారు. హంగరీ ప్రభుత్వం ఆయన్ను స్వంతిపార్టీ ప్రకారం దుమేనియా పంపాము అంటున్నది. శ్రీ నాజ్ జేశం నుంచి వెళ్లిపోయే, ప్రవాసంపోయినట్లు అరంకాదని ప్రధానమంత్రి శ్రీ కాదార్ ఇవ్వాళ్ల చెప్పారు.

కార్మికసమితివారు ఇవ్వాళ్ల శ్రీ కాదార్‌ను శ్రీ నాజ్ సమర్థిస్తున్నారు. ఆయన్ను కలుసుకోవానికి ఒక ప్రతినిధి బృందాన్ని పంపుతాము అన్నారు.

యుగోస్లావియా ఆక్షేపణ

యుగోస్లావియా ఈ నాజ్ ఉదంతాన్ని గురించి, రష్యా, హంగరీలకు అభిక్షేపణలు పంపింది. ఇంకా జవాబు అందలేదు త్వరలోవస్తాయని వెల్గ్రేడ్ భావిస్తున్నది.

శ్రీ నాజ్ ఉదంతంతోపాటు కాదార్ ప్రభుత్వానికి తీరని హాని వాటిల్లిందని యుగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక బోర్బా వ్రాసింది

ప్రముఖ ఉద్యోగి పరారి

శ్రీ నాజ్ ప్రభుత్వంలో పనిచేసిన ఒక ప్రముఖోద్యోగి అస్ట్రియాకు పారిపోయి వచ్చాడు. రష్యావారు హంగరీ యుగోస్లావియా సరిహద్దుల పొడుగునా 20 పటాలాల సాయుధశకట పదాతిని నిల్పారని, అస్ట్రియా హంగరీ సరిహద్దులను మూసివేస్తున్నారని ఈయన చెబుతున్నాడు.

అనేకులు అరెస్టు

జరిగిన మూడురోజులలోను రష్యావారు, హంగరీ రహస్య రక్షకభట బృందంవారు కలిసి బుడాపెస్టు అనేకమంది ప్రముఖ రాజకీయ నేతలను అరెస్టుచేశారు. వీరిలో హంగరీ మాజీ అధ్యక్షుడు డా॥ జోల్టన్ తిల్డీగూడా వున్నట్లు తెలుస్తున్నది హంగరీనుంచి కొందరికులై వస్తున్నవారు చెబుతున్న దాన్ని బట్టి అక్కడ రష్యన్‌లకు, హంగరీవారికి మధ్య ఇంకా యుద్ధం సాగుతూ వేవుంది.

ప్రపంచశాంతి మహాసభవారు హంగరీనుంచి రష్యా సేనలను ఉపసంహరించాలంటూ నేడు ఒక ప్రకటన చేశారు. రష్యా సేనలను సహాయం కోసం హంగరీ పిల్వడంలో అర్థం వున్నదని, అట్లా పిల్వడం న్యాయం అని రుమేనియా ప్రభుత్వం, కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి వర్గం అన్నట్లు బుఖరెస్టు రేడియో ప్రకటించింది.

భారత ప్రతినిధి రాక

భారత ప్రధానమంత్రి ప్రత్యేక ప్రతినిధి డా॥ జగన్నాథ్ ఖోస్లా నేడు బుడాపెస్టు చేరుకున్నారు ఆ వెంటనే కొందులో జేశంలో పర్యటనారంభం బయలు దేరారు డా॥ఖోస్లా ఈ పర్యటనలో యుద్ధ బాధిత ప్రాంతాలను అన్నింటిని అవలోకిస్తారు. రేపు హంగరీ ప్రభుత్వాన్ని కలుసుకుంటారు.

లండన్ భారతీయుల సహాయం

లండన్‌లోని భారతీయులు హంగరీ యుద్ధబాధితుల సహాయార్థం 80 పౌనులు పంపించారు.

హంగరీ ప్రభుత్వం అనుమతి లేకుండా బుడాపెస్టులోని అమెరికా ప్రతినిధి కార్యాలయం (రెగేషన్) స్వంత రేడియో ట్రాన్స్‌మిట్టర్లను ఉపయోగించి పంపుకు హంగరీ ప్రభుత్వం అమెరికాకు అభిక్షేపణను అందజేసింది హంగరీలో అల్లర్లు కొలంలో అవసరం కొద్దీ రెండు పార్టు మాత్రం కొనువాడామని, ఇప్పుడు ఇక వాడటం లేదని అమెరికా వారు అంటున్నారు.

బ్రిటన్ ఫ్రాన్సులపై ఆంక్ష పెట్టవలసివస్తుంది

ఆసియాఫ్రికా రాజ్యాల వైఖరి: రష్యాను వదిలితే ఆస్వాన్‌కు అమెరికా సహాయం

ఆసియా ఆఫ్రికా రాజ్యాలకు అమెరికా మద్దతు

న్యూయార్కు, నవంబరు 25: ఈజిప్టు భూభాగంనుండి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ సైన్యాలు వైదొలగనందుకు ఈ దేశాలను అభిశంసిస్తూ నిన్న సమితి చేసిన రెండవ తీర్మానాన్ని కూడా నిర్లక్ష్యంచేస్తే, దురాక్రమణదారులపై ఆర్థిక ఆంక్షలు ప్రయోగించాలని ఆసియా, ఆఫ్రికారాజ్యాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితులలో ఈ ప్రతిపాదనకు అమెరికా కూడా అనుకూలంగానే వ్యవహరిస్తుందని తెలుస్తోంది.

ఈజిప్టు భూభాగంనుండి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ సైన్యాలు "తక్షణమే" వైదొలగాలన్న ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానానికి అమెరికా అనుకూలంగా ఓటు చెయవలంతో, అమెరికా విదేశాంగ విధానంలో పూర్తి మార్పు వచ్చిందని భావిస్తున్నారు. యీ తీర్మానం సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ లాడ్జ్ మాట్లాడుతూ "ఈ తీర్మానంలోని ప్రతి అంశమూ అమెరికా విధానానికి అనుగుణంగా ఉంది" అని స్పష్టం చేశారు.

విదేశాంగశాఖలో తర్జనభర్జనలు

అమెరికా విదేశాంగశాఖలో తీవ్ర వాదోపవాదాలు జరిగాకనే ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానాన్ని సమర్థించాలని నిశ్చయించారు. ఈ తీర్మానానికి అనుగుణంగా ఓటుచేస్తే, ఇంతవరకూ బ్రిటన్, ఫ్రాన్సులతో ఉన్న మైత్రికి విఘాతం కలుగుతుందనీ, వీరిని దూరంచేసినట్లవడం మంచిది కాదనీ కొందరు వాదించారట కాని ఈజిప్టులో బ్రిటన్, ఫ్రాన్సుల చర్యను ఎంతమాత్రం సమర్థించడానికి వీలులేదనీ, ఈ విషయంలో వీరు చేసిన తప్పును ప్రతిఘటించవలసిందేనని మరి కొంతమంది అన్నారు. వివిధ అభిప్రాయాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి ఈజిప్టు సమస్యపై బ్రిటన్, ఫ్రాన్సులతో కలిసి వ్యవహరించడానికి వీలులేదన్న వాదానికే బలం చేకూరింది ఈ తీర్మానానికి అమెరికా అనుగుణంగా ఓటు చేసి, బ్రిటన్, ఫ్రాన్సు, చర్యకు విరసత తెలియజేసింది. ఇప్పుడు వచ్చిన మరో ప్రశ్న ఏమంటే - ఈ తీర్మానాన్ని కూడా బ్రిటన్, ఫ్రాన్సులు ఖాతరు చేయకుండా తమ సైన్యాలను వెంటనే ఈజిప్టునుండి కదపకపోతే అమెరికా ఏంచేస్తుంది?

లాయిడ్ పినోలకు ఐసెన్‌హోవర్ నిరాకరణ

ఈజిప్టు విషయంలో అమెరికా అస్పష్టతను ఐసెన్‌హోవర్ అవలంబిస్తున్న వైఖరి పూర్తిగా స్పష్టమైపోయింది. ఈమధ్యనే వాషింగ్టన్ వచ్చిన బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ లాయిడ్‌ను ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ పినోను చూడడానికి ఐసెన్‌హోవర్ ఎలాంటి అనుమానం లేకుండా నిరాకరించారు. ఈవిషయం సమితి ప్రతినిధులలో చాలా ముఖ్యమైన చర్చనీయాంశమైంది ఆసియా, ఆఫ్రికా రాజ్యాలపట్ల అమెరికా నూతన విధానాన్ని అవలంబిస్తుందని వీరు అంటున్నారు.

సమితిలో ప్రస్తుతం ఆసియా ఆఫ్రికా రాజ్యాలు చాలా బలంగా ఉన్నాయి. ఎందుచేతనంటే మొత్తం 79 దేశాలలోను ఇరవై ఆరు దేశాలు ఆసియా, ఆఫ్రికాలకు చెందినవి. మరో విషయం ఏమంటే ఈ దేశాలలో ఇదివరకు కొంత అభిప్రాయ భేదాలున్నా, ఇప్పుడు అన్నీ ఒక్కతాటిపై పడుతున్నాయి. వీటిని కమ్యూనిస్టుదేశాలు కూడా సమర్థిస్తున్నాయి. అందువల్ల సమితిలో వీటి బలం అధికమైంది. ఇంతవరకూ దక్షిణ అమెరికా రాజ్యాలు చూచిన స్థానంలో ఇప్పుడు ఆసియా, ఆఫ్రికారాజ్యాలు ఉన్నాయి సమితిలో ఏ తీర్మానం నెగ్గాలన్నా ఈ దేశాల సహకారం అవసరం. ఈ దేశాలు కావాలంటే ఎలాంటి తీర్మానమైనా ఓడించవచ్చు

దురాక్రమణకు ప్రతిఘటన

భారతదేశం పాత్ర అద్వితీయం

న్యూయార్కు, నవంబరు 25: ఆసియా, ఆఫ్రికారాజ్యాల తీర్మానాన్ని అమెరికా సమర్థించిందేకాని అసలు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడం, అవరోధాలను ఎదుర్కొనడం, ఓటు తీసికోవాలని పట్టుపట్టడం, మొదలైన పనులన్నీ భారతప్రతినిధి దక్కాయి. దురాక్రమణదారుల సైన్యాలను వెంటనే ఉపసంహరించాలన్న ఆసియా, ఆఫ్రికారాజ్యాల తీర్మానానికి ప్రాముఖ్యం తీసుకోవాలే, కాలువ మరమ్మతులకు సహకరించిన తీర్మానాన్ని ఈ రాజ్యాలు ప్రతిఘటిస్తాయని కూడా శ్రీ మీనన్ హెచ్చరిక చేయవలసి వచ్చింది. బెల్జియం ప్రతినిధి ప్రతిపాదించిన సవరణను అంగీకరించడానికి వీలులేదనీ, దీనివల్ల ఆమోదిస్తే తీర్మానం ఉద్దేశమే మారిపోతుందనీ కూడా శ్రీ కృష్ణ మీనన్ హెచ్చరించారు. సవరణ వీగిపోయింది. తీర్మానం నెగ్గింది. భారతదేశం ప్రతిపాదనలు ఒక్కదురాక్రమణదారులకు మినహా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండడంవల్ల, సమితిలో భారతదేశం ప్రముఖస్థానం వహిస్తోంది.

ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానాన్ని ఆమోదించి, అమెరికా నైతికంగా బలం సంపాదించుకుంది. ఈ తీర్మానాన్ని ఆమోదించకపోతే అమెరికా ప్రతిష్ఠ గంగపాలు కాగలదని భావించారు. హంగరీపట్ల అమెరికా విధానానికి ఆసియా, ఆఫ్రికారాజ్యాల సహకారంకూడా ఉండవచ్చునని అనుకొంటున్నారు.

భారతదేశంతో అమెరికా చెరిక

శీతకాలంగాబట్టి నూనె ఎక్కువగా కావాలని యూరప్ దేశాలు అమెరికాను పదేపదే కోరుతున్నాయి. కాని ఈజిప్టు నుండి బ్రిటను, ఫ్రాన్సుల సైన్యాలు వైదొలగనిదే నూనె సరఫరా చేయరాదన్న అమెరికా విధానంలో ఇంతవరకూ ఎలాంటి మార్పూ లేదు.

ఈజిప్టునుండి దురాక్రమణ చేసిన మిత్రరాజ్యాలను వెనక్కిపోవాలని అమెరికా పట్టుపట్టడం వలన రాజ్యాలతో పూర్తిగా బంధాలు తెంచుకోవడమే అని అంటున్నారు. ఈ అభిప్రాయమే నిజమైతే, భారత, అమెరికా దేశాల మధ్య ఏకీభావం అధికం కావడం సహజం. వచ్చే నెలలో నెహ్రూ, ఐసెన్‌హోవర్‌ల సంప్రదింపులలో అమెరికా విధానం స్పష్టం కాగలదు.

నెహ్రూ ప్రకటనకు సమితిలో హర్షం

ప్రస్తుత ప్రపంచపరిస్థితి చేయిదాటిపోతోందనీ, ఒక మహాయుద్ధం వచ్చే వాతావరణం వ్యాపిస్తోందనీ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటనకు సమితి సభ్యులు హర్షం తెలిపారు

నెహ్రూ, ఐసెన్‌హోవర్‌ల సమావేశం జరిగేముందు వైపా, భారత ప్రధానుల సమావేశానికి సమితిసభ్యులు అత్యధిక ప్రాముఖ్యంఇస్తున్నారు ఈ నెల 28 వ తేదీన ప్రధాని శ్రీ చౌ ఎన్ లై భారత పర్యటనకు వస్తున్నారు.

బుద్ధ జయంతి, సమితి విద్యా సంస్థ సమావేశాలకు హాజరైన ప్రతినిధులు నెహ్రూ, ఐసెన్‌హోవర్‌ల సమావేశంపై వివేకాలలోని భావాలను వ్యక్తం చేశారు. విరుద్ధ భావాలుగల దేశాల మధ్య సామరస్యం తుదర్పడం లోను ప్రపంచశాంతి పాదనలోను భారతదేశ పాత్ర అద్వితీయమైనదని శ్రీ నెహ్రూ 1939 లో చేసిన ప్రకటనను ఒక ప్రతినిధి గుర్తుకు తెచ్చారు.

ఈజిప్టుతో అమెరికా బేరం

కైరో, నవంబరు 25: రష్యాతోగల ప్రస్తుత సంబంధాలను అమెరికాకు అనుగుణంగా సరిదిద్దుకొంటే, అస్వాన్‌డాం నిర్మాణంలో ఈజిప్టుకు అమెరికాసహాయం చేస్తుందని తెలుస్తోంది.

ఈ కట్టడానికి ఆర్థిక సహాయం చేసే విషయాన్ని గత కొద్దిరోజులుగా అమెరికా ఈజిప్టుకు సూచిస్తోందని పరిశీలకులు తెలిపారు.

ఈ సహాయం చేయడానికి అమెరికా ఏ షరతులను విధించిందీ తెలియదు. కాని రష్యాతోగల ప్రస్తుతసంబంధాన్ని మార్చి అమెరికాకు అనుగుణంగా సరిదిద్దుకోవాలనిమాత్రం తప్పక కోరగలరని అంటున్నారు.

ఈ మూడవపై ఈజిప్టు ప్రభుత్వ అభిప్రాయం ఏమీ తెలియలేదు.

ఈ సంవత్సర ప్రారంభంలో అస్వాన్‌డాం ప్రాజక్టు నిర్మాణానికి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు దేశాలు ఈజిప్టుకు సహాయం చేస్తామని మాట ఇచ్చాయి. కాని ఈ సహాయాన్ని ఈజిప్టు తిరస్కరించి రెండవ అనంతరం నాసర్ కాలువను ఈజిప్టు ప్రభుత్వం జాతీయం చేసి, దీనివల్ల వచ్చే లాభాలతో అస్వాన్‌డాం నిర్మాణం దలచినట్లు ప్రకటించింది.

4 కోట్లడాలర్ల సహాయం

ఈ సహాయానికి కారణం చెప్పే విలువ సవరణ విషయంలో ఒప్పందం పరిరక్షణ పశ్చిమ జర్మనీద్వారా విడుదలను, యంత్రాలను మొదలైన వాటిని ఈజిప్టుకు అమెరికా పంపే ఏర్పాట్లు చేస్తుంటుట కాను ఆర్థికసహాయంకూడా ఇస్తానని అమెరికా సూచిస్తోందని అంటున్నారు. ఆర్థికంగా నాలుగుకోట్ డాలర్ల సహాయం చేస్తానని అమెరికా సూచిస్తోందట.

సూయజ్ కాలువను జాతీయం చేయడంతో, ఈజిప్టు, అమెరికా సంబంధాలు చెడిపోయాయి. కాని బ్రిటన్, ఫ్రాన్సుల పట్ల అమెరికా వహిస్తున్న వైఖరి దృష్ట్యా ఈ దేశాల మధ్య తిరిగి స్నేహ సంబంధాలు అధికమైనాయి. ఇదివరలో ఉన్నంతి పన్నిహిత్యం లేకపోయినా, పరిస్థితిలో చాలా మార్పు వచ్చింది వచ్చే కొద్ది వారాలలోనూ ఈ దేశాల సంబంధాలు స్పష్టం కాగలవని అంటున్నారు.

3 వేల ఈజిప్టు ప్రజలు మరణం

పయిద్ రేవుపై బ్రిటన్, ఫ్రాన్సు సంయుక్తదళాల దాడులు వేలమంది ఈజిప్టు ప్రజలు మరణించారనీ, ఎనిమిది వేలమంది గాయపడ్డారనీ పయిద్ రేవులోని ఈజిప్టు గవర్నరు ప్రకటించాడు. ఈ సంగతాన్ని తిరిగి నిర్మించడానికి ఒక కోటి రెండువేల లక్షల పౌనులు ఖర్చు కాగలదని కూడా ఆయన తెలిపాడు.

హామర్‌షెల్డ్ కైరో ప్రయాణం

కైరో, నవంబర్ 26: సమితి కార్యదర్శి హామర్‌షెల్డు త్వరలోనే కైరో వస్తారని తెలుస్తోంది. ఈవిషయమై ఇంతవరకూ స్పష్టమైన కార్యక్రమం ఏమీలేదు. కాని అంతర్జాతీయ దళం కార్యక్రమ వివరాలను రూపొందించడానికి ఈయన కావచ్చునని అనుకొంటున్నారు.

ఈ కార్యక్రమాన్ని తయారు చేయడంలో సమితి సర్వసైన్యాధికారి శ్రీ బర్న్స్‌కు అనేక చిక్కులను ఎదుర్కోవలసి వచ్చిందని తెలుస్తోంది. ఈవిషయంపై వ్యాఖ్యానించడానికి ప్రభుత్వ పన్నిహితులు నిరాకరించారు. కాని సమితిదళ కార్యక్రమానికి సంబంధించిన అనేక విషయాలు ఇంకా స్పష్టంకావలసి ఉన్నవని తెలిపారు.

(5 వ పేజీ 4 కాలం చూడుడు)

ప్రకటన

మచిలీపట్టణములో (కృష్ణాజిల్లా) ఆంధ్రపత్రిక, పత్రికా పారపత్రిక భారతులను వారి వ్యక్తిత్వ భాగ్యతిపై విక్రయించుటకొరకు శ్రీ కె శివ రామయ్యగారి స్థానే శ్రీ పరింపాటి జయరాంశెట్టిగారిని మా న్యూస్ ఏజంటుగా 11 9 1956 మొదలు నియమించియుంటిమి.

మేనేజరు, ఆంధ్రపత్రిక

ఇప్పుడు ప్రదర్శింపబడుచున్నది రోజూ మ 3½ సా 6 15, రా 9 30 గంటకు

సెలెక్ట్ సుజాత

సతీ నాగకన్య (సతీసులోచన)

తారాగణం: విజయరాయ, మనోహర్ దేశాయ్, మహిపాల్

1956 హిందూవారసత్వచట్టము

సులభముగ తెలుగులో విపులముగ వ్యాఖ్యానముతో పరిశ్రాంత తీర్పులతో చక్కని ఉదాహరణలతో ప్రతి హిందువునకు అత్యవసరమైన గ్రంథము. 160 పుటలు వెల రూ 2-0 0. (పోస్టేజి 0-12-0)

వలయువారు: లా రిపోర్టరు, బాపట్ల.

శ్రీ ద్వారంపూడి బసివిరెడ్డిగారు 12-11-1956 తేదీని స్వర్గస్థులైన సందర్భమున బంధుమిత్రుల పామరభూతులకు వారి పతీమణి, వారి భావమరది శోభాల పేర్రెడ్డి గార్లు కృతజ్ఞత తెలుపుదు, ప్రతివారికి ప్రత్యేకముగా వ్రాయలేక పోయినందుకు క్షమింప కోరుచున్నారు

రూ. 5-4-0. పెట్టుబడితో రూ. 11075-4-0

పోస్టల్ మనియార్డర్ల ద్వారా పొందండి అనేక లక్షలమంది సభ్యుల క్రింద చెరి లాభమును పొందుచున్నారు.

విచాయితీపద్ధతి—వెంటనే చేరుడు. వివరములకు: అ 2. పోస్టల్ స్టాంపులతో ఈ దినపు వారికి వ్రాయండి

The Fortune Link Coy Reg No 247
P O Box No 4 North Tower View
TINNEVELLY TOWN (S I)

వేలము నోటీసు

ఈ క్రింద సుదివారింద బడిన వివరములు గల ఒక పాత పోలీసు లారీ కాకినాడ జిల్లాపోలీసు ఆఫీసుకద్ద 10-12-56 తేదీ ఉదయం పదకొండు గంటలకు కాకినాడ జిల్లాపోలీసు పెరవళ్ అనే పైంటు దొరవారి సమక్షమున వేలం వేయబడును. పదరు వేలములో ఎవరు హెచ్చుగా పాడుకొందురో వారు తక్షణము పాట సొమ్ములో జాలక తంకు సొమ్ము జిల్లాపోలీసు ఆఫీసులో జమ కట్టవలయును. శేషించిన ధనము గుంటూరు శ్రీ ట్రాన్సుపోర్టు కమీషనరు వారి పుత్తరపులైన ఒక వారము దినములలో కట్టవలయును. అటు కట్టని దెందల ముందు కట్టబడిన డిపాజిట్టు ధనము కోల్పోవుటయేగాక తిరిగి వేలం వేయుటవల్ల గవర్నమెంటు వారికి కలిగే నష్టమునుకూడ భాగ్యులగుదురు.

1. లారీ వివరములు -ఫోర్డు, 1942 మోడలు, ఓపెన్ టైపు
2 ఎప్పుడు కొనినది: 15 9-1947.
ఎన్ని మైళ్లు తిరిగినది: 76,699
జిల్లా పోలీసుసూపరింటెండెంటు తూ గో కాకినాడ.

సి. పి. డబ్ల్యు. డి. మద్రాస్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ (వార్తు) సి పి డబ్ల్యు డి; కీల్వాక్, మద్రాసు 10, వారు, సి పి. డబ్ల్యు డి, ఎస్ ఇ ఎస్; మరియు లోకల్ సి డబ్ల్యు డి; వారిచే ఆమోదింపబడి తగిన అర్హత గలిగిన కంట్రాక్టర్ల నుండి విజయవాడలో ఇనకంటాక్సు మరియు సెంట్రల్ ఎక్సైజ్ కు కంటెస్టు కీరింగ్ నిర్మాణమునకు" సీలు వేసిన టెండర్లు 12-12-56 మరి 3 గంటల వరకు అందుకొనబడి, అదేరోజున సా 3-15 గంటలకు తెరవబడును. ఎస్టిమేటు మొత్తం రు 4,01,592 బయానా మొత్తం రూ 10,000/- పేటీ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిటుచేసి, పొందిన చలానా టెండరుకు జతపరచవలెను. టెండరుఫారములు ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసు నుండి ఆఫీసు పనిచేయు దినములలో పొందవచ్చును. పదరు ఫారములు ది 8-12-56 మరి 1 గంటవరకు ఫారము 1 టికి రూ. 15 చెలించి పొందవచ్చును. (ఈ డబ్బు వాపసు యివ్వబడదు. రొక్కరూపమునగాని, లేక ట్రజరీ చలానుల ద్వారాగాని బయానా సొమ్ము డిపాజిటు చేయని కంట్రాక్టర్ల టెండర్లు ఎంతమాత్రము అంగీకరింపబడవు.

DA-880(27)

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

(స్థాపితం: 1923)

సభ్యులకు సాధారణ నోటీసు

1956 కంపెనీల చట్టములోని సెక్షను 310: 388 లోని వివరణము ననుసరించి, జనరల్ మేనేజరునకు ఇతరసిబ్బందితో పాటు స్పెషల్ బోనస్ యిచ్చుటను కేంద్ర ప్రభుత్వమువారి ఆమోదము పకై 1956, కంపెనీల చటము 412(2) (ఎ) సెక్షను ప్రకారం, నోటీసు పంపదలచియున్నామని యిందు నంట నోటీసు యివ్వడమైంది.

(బోర్డు అనుమతితో)
వి రామచంద్రమూర్తి, జనరల్ మేనేజరు.
22 11-56

రాష్ట్ర వార్తలు

గుంటూరు

కోటరీక్లబ్బు ఆధ్వర్యాన 21 వ తేదీ డాక్టర్ రామ్ బండారికి (హైదరాబాదు కోటరీ క్లబ్బుకు చెందినవారు) రెడ్ క్రాస్ భవనంలో విందు జరిగింది శ్రీ ఎం సుందరరావు అధ్యక్షతన సహీంరాయ శ్రీ బండారి కోటరీ ఉద్యమ ఆశయాలు వివరించి, అంతర్జాతీయ కోటరీ ఇచ్చిన విద్యార్థి వేతన సహాయముతో త్వరలో అమెరికా వెళ్ళనున్న క్లబ్ సభ్యుడు శ్రీ వై. యస్ కె మూర్తిని అభినందించారు డాక్టరు దీనికి రావు బందన సమర్పణ చేశారు.

రాజమండ్రి

ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ సంఘ యాజమాన్యాన యిటీవల సభ జరిగింది జిల్లా కాంగ్రెస్ దళితోద్యమ సభ శ్రీ పి కామేశ్వరరావు శ్రీమతి పాకుడ్లను ఘరించి మాట్లాడారు ముఖ్యంగా ఇటీవల హిందూ వారసత్వ చట్టంలో వచ్చిన మార్పులు వివరించారు.

పామర్రు

బోర్డు ఉన్నత పాఠశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ కలగర సుబ్బారావు అధ్యక్షతన 20 వ తేదీన పారవ్రతి సభ జరిగింది శ్రీ మునిసూర్యేశ్వరం వరసింహరావు హాస్యరసాన్ని గూర్చి మాట్లాడారు. ఆయన తమ ప్రసంగంలో శరీరాత్మ, అర్థాత్మ, భావాత్మకము లైన హాస్యాన్ని ఉదాహరణ పూర్వకంగా వివరించారు.

నిడదవోలు

జిల్లాలోని నీటివసరుదారుల ఉద్యోగులు ఇటీవల 600 మంది పీడ్రజలకు సంతర్పణ చేశారు. జిల్లా నీటివసరుదారుల అధికారి శ్రీ సుబ్బారావు, ఏలూరు, తణుకు, పిఠాపురంనుండి సహాయక ఇంజనీర్లు శ్రీయుతులు వీరభద్రరావు, హనుమంతరావు, కామేశ్వరరావు, పర్యవారాయణ ఈ పండర్భంలో ఇక్కడకు వచ్చారు.

కానూరు

హిందూమత ప్రచారకుడు శ్రీ ప్రభాకర ఉపాధ్యాయ పండితుడు సుమారు నెలరోజులనుంచీ ఉపన్యాసాలిస్తున్నారు. ఇక్కడ, పడిపల్లి గ్రామాలలో ప్రచారకసంఘాలు ఏర్పడ్డాయి. ప్రతి ఆదివారం అనేకమంది స్త్రీ, పురుషులు, బాలబాలికలు కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. హిందూధర్మ విశిష్టతను గ్రహించి ఈ గ్రామంలో సుమారు 50 మంది క్రైస్తవులు తిరిగి హిందూమతాన్ని స్వీకరించారు.

ముంగండ

శ్రీ పండితరాయ యువజన సమితి గ్రంథాలయాన్ని ఇటీవల జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ సుందరసీడి సత్యనారాయణ పరిశీలించారు. వారి వెంట ప్రాంతీయ అభివృద్ధి శాఖోద్యోగి శ్రీ వత్తిపాటి హనుమంతరావు తదితరశాఖల ఉద్యోగులు ఉన్నారు సమితి కార్యదర్శి శ్రీ కూచి గోపాలకృష్ణరావు, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సుపర్ణ మూర్తినారాయణ, గ్రామపెద్ద శ్రీ పడింపలి సుబ్బరాజు వారికి స్వాగతం చెప్పారు ప్రణాళిక శాఖవల్ల గ్రామానికి చేకూరిన ప్రయోజనాలను శ్రీ సత్యనారాయణ వివరించారు

కొల్లూరు

అజాద్ బోర్డు ఉన్నత పాఠశాలలో 19,20 తేదీలలో డాక్టరు తంగిరాల వెంకట నారాయణశాస్త్రి ఆంధ్ర భాషలో తాము చేసిన పరిశోధనలను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ చీరాల శ్రీరాములు శ్రీ శాస్త్రి పరిశోధనలను ప్రశంసించారు. పురప్రముఖులు ఆయనకు తమ గృహాలలో సత్కారాలు చేశారు.

ఏటికొప్పాక

పండదార ఫ్యాక్టరీ ఆవరణలో ఇటీవల శ్రీ చింతలపాటి వెంకట సుదర్శన రాజా యాజమాన్యాన సహకార పత్రాహోత్సవాలు జరిగాయి ఫ్యాక్టరీ ఇంజనీరు శ్రీ జి. వి నారాయణరావు పతాకోత్సవం జరిపారు శ్రీ బి సత్యనారాయణ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది పలువురు ప్రముఖులు ప్రసంగించారు. కార్మికులు ఆటల పోటీలలో పాల్గొన్నారు.

గణపవరం

జాతీయ వికాసకేంద్ర యాజమాన్యాన అర్జవరం గ్రామంలో ప్రజలిచ్చిన విరాళాలతో ఏర్పాటుచేసిన పశు ప్రథమచికిత్సా కేంద్రానికి 22 వ తేదీన జిలా పశువైద్య శాఖాధికారి శ్రీ అబుల్ ఖాదర్ ప్రారంభోత్సవం జరిపారు. సభలో ఆయన పశుసంపద, కోళ్ల పెంపకం గురించి ప్రసంగించారు.

వ్యవసాయ కూలీ సహకార సంఘాలు

హైదరాబాదు, నవంబరు 24 వ్యవసాయకూలీ సహకారసంఘాల ఆధీనంలోని ఏ భూమినీకూడా పశువుల మేరకోసం వేలంవెయ్యకుండా ఏర్పాటు జరిపిందలచినందిగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కళా వెంకటరావుగారలకు శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, మాదాపేని బసవపున్నయ్యగారలు విజ్ఞప్తిచేశారు.

పన్నెండు వేల ఎకరాల లంక భూములలో మూడోవంతు పశువుల మేతకోసం వేలం వేయించాలని ప్రభుత్వం లాగడి నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ని అమలు జరిపించవద్దని విరిద్దరూ ఇప్పుడు ప్రభుత్వాన్ని కోరారు.

పంచాయతీఎన్నికలు

వివిధ పంచాయతీలకు దిగువ సభ్యులు ఎన్నికయ్యారు.

కుచ్చళ్ళపాడు

శ్రీయుతులు గాజాల రామయ్య, గాజాల వెంకటసుబ్బారావు, కాడిశెట్టి బాపయ్య, తూమాటి కోటయ్య, గాజాల రామలింగయ్య, కాడిశెట్టి వాగేంద్రయ్య, గాజాల నారాయణమూర్తి

పత్తెపపల్లి

అధ్యక్షుడు శ్రీ అన్నం వెంకట నారాయణగుప్త

పుత్తూరు

ఉపాధ్యాయుడు. శ్రీ కొలప్ప నాయుడు.

యలమంచిలి

సభ్యులు శ్రీమతి దండు పరమేశమ్మ, అధ్యక్షుడు. శ్రీ ఓరుగంటి లక్ష్మీనారాయణ

గోపాలపట్నం

సభ్యులు: శ్రీమతి పల్లి బంగారమ్మ, అధ్యక్షుడు: శ్రీ దంతులూరి సూర్యనారాయణరావు.

రేగుపాలెం

సభ్యులు: శ్రీమతి ఎన్ సూరాలమ్మ; అధ్యక్షుడు: శ్రీ రాజాన కన్నయ్య.

పులిపర్తి

సభ్యులు శ్రీమతి కర్రి బంగారమ్మ, అధ్యక్షుడు శ్రీ కర్రి పవ్వాసి

కుమారపురం

సభ్యులు: శ్రీమతి గుడ్లి అప్పయ్యమ్మ, అధ్యక్షుడు: శ్రీ పీలాపు అప్పారావు

కందిపూడి

సభ్యులు: శ్రీమతి పశాన వారమ్మ, అధ్యక్షుడు శ్రీ పక్కా అప్పారావు.

పెంటకోట

అధ్యక్షుడు శ్రీ చిక్కాల దొరయ్య

దుప్పితుర్రు

అధ్యక్షుడు శ్రీ దేశంశెట్టి అప్పలస్వామి

కొమ్మనవారిపల్లె

అధ్యక్షుడు: శ్రీ చింతగింజల నాగమునయ్య

బోటుమీదిపల్లె

అధ్యక్షుడు: శ్రీ పన్నపనేని వెంకటయ్య

రాళ్లచెరువు

అధ్యక్షుడు: శ్రీ రంపా రంగారెడ్డి

కొర్లకుంట

అధ్యక్షుడు. శ్రీ పి. వి. గంగిరెడ్డి.

శెట్టిగుంట

అధ్యక్షుడు శ్రీ పయ్యాద్ ఖాదర్ మొదిన్.

వచ్చేనెల కంపెనీల చట్టం సలహా సంఘం రాక

హైదరాబాదు, నవం 25: కంపెనీల చట్టం సలహాసంఘ సభ్యులు నలుగురు, అధ్యక్షుడు శ్రీ కె నేనే విద్యాధరం మరియు ప్రత్యేకోద్యోగితో కలసి వచ్చేనెల 11 వ తేదీన ఇక్కడకు వస్తారు

18 వ తేదీన వారు ఇక్కడ నుంచి తిరిగి వెడతారు.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, నవంబరు 24 కృష్ణానదిలో నీరు ప్రస్తుతం ఆనకట్టపై 5-6 అడుగుల ఎత్తున ప్రవహిస్తున్నది

హైదరాబాదు ఉస్మాన్‌గంజ్ ధరలు

హైదరాబాదు, నవంబరు 26

	రు	రు
పత్తియియ్యం	67	74½
కొద్దుయియ్యం	51½	58½
పాల అక్కులు	55	65
19 నెంబరు యియ్యం	54	57
తెల్లజొన్నలు	50	56
మామిడి జొన్నలు	43½	46
ఎర్ర జొన్నలు	39	40½
పచ్చజొన్నలు	39	42½
పసుపు	65	70
ఎర్రకందులు	42½	43½
పెసలు	86	49¼
మినుములు	52	57¾
అలసందలు	40	43
శెనగ	39	42
మిరపఒరుగు	110	240
చింతపండు	48	70
పాత చింతపండు	28	38
ఉలిగడ్డ	9	20¾
గోధుమలు	55	64
ఎర్రగోధుమలు	50	52
నువ్వులు	105	127½
పత్తిగింజలు	29	31
తెల్లకందిపప్పు	—	—
చిన్న కందిపప్పు	57	58
మినపప్పు	76	80
పెసరపప్పు	68	70
పెసరపప్పు	50	60
పిరిపెసరపప్పు	78	79
ధనియాలు	64	67½
వెల్లిగడ్డ	8½	9½
కుసుమలు	41½	46
పలుకుసూరె	16½	—
పెద్దకందిపప్పు	62	68
లంకపప్పు	47	48
పల్లలు	46	51
కత్తెర యియ్యం	58	54
శెనగలు	44	47½

గత ఎన్నికలలో కమ్యూనిస్టు ఓటమి

ప్రజాస్వామిక పక్షాల బలయిక కారణం

హైదరాబాదు, నవంబరు 24:— ఆంధ్రలో 1955 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణం కాంగ్రెసు కృషికార్ లోక్, ప్రజాపార్టీల మధ్య జరిగిన ఎన్నికల ఒప్పందమేనని భారతీయ ప్రభుత్వ ఎన్నికల నిర్వహణ ప్రధానాధికారి సంఘం ప్రత్యేక పంచికలో వివరించింది

అంతకు పూర్వం ఎన్నికలలో కాంగ్రెసు, కృషికార్ లోక్, ప్రజాపార్టీలు మూడూ విడివిడిగా పోటీ చేసినందువల్ల కోట్లు చీలినయి 1955 ఎన్నికలలో అట్లా కాక ఈ మూడు పక్షాలూ కలిసిపోయినందున ఎక్కువ స్థానాలను గెలుచుకోవడం జరిగిందని ఈ ప్రత్యేక సంచిక వివరించింది కమ్యూనిస్టుపార్టీ

మొత్తం 169 స్థానాలకు పోటీ పడితే 15 స్థానాలను మాత్రమే గెలుచుకున్నది.

ప్రత్యేక పంచికలో ఇట్లా వున్నది "ఒక పోలింగు కేంద్రానికు మరొక పోలింగు కేంద్రానికు మధ్య చాలా వ్యత్యాసం ఇచ్చారు పోలింగు కేంద్రాలను, మొత్తం పోలింగు కేంద్రాలన్ని తగించేందుకు ఇకముందు శ్రద్ధవహించాలి. మొత్తం 17 కోట్ల వ్యయాధికారి అందటి వారి ఆంధ్రలో అయినకోట్లు పోలింగు జరిగింది"

"మొత్తం 198 స్థానాలకూ 578 మంది అభ్యర్థులు పోటీ కారు. ఇందులో 205 మంది ఇతరులను ఎన్నికల ఏజెంట్లుగా నియమించారు. మిగతా అభ్యర్థులు తామే ఏజెంట్లుగా వ్యవహరించారు. కేవలం నియంత్రణలను సంబంధించిన కారణాలవల్ల అభ్యర్థి పత్రాలను నిరాకరించారనీ, ఇతరులను ఏజెంటు గా నియమించినంతమాత్రాన అభ్యర్థి పత్రాలను నిరాకరించడం చిక్కులు ఏర్పడిపోవన్న నమ్మకం మళ్ళీ అభ్యర్థులకు కలిగించవి దీనివల్ల వివరించబడుతున్నది"

"ఆంధ్రలో జరిగిన శాసనసభ ఎన్నికల వివరాలు మొత్తం 196 స్థానాలు కాంగ్రెసు అభ్యర్థులు ముగ్గురు పోటీ లేకుండా నే ఎన్నికయినారు పోటీ పోటీ మిగతా స్థానాల వివరాలు.

పార్టీ	పోటీచేసిన అభ్యర్థులు	గెలుచుకున్న స్థానాలు	డిపాజిటు పోయిన స్థానాలు	చెల్లిన వోట్లు	ఆయా పార్టీలకు వచ్చిన వోట్లు
1. కాంగ్రెసు	189	119	4	38,94,109	39 85%
2 కృషికార్ లోక్ పార్టీ	87	22	—	6 25,827	7 26%
3 స్వతంత్రులు	170	22	111	12,88 887	13 78%
4 కమ్యూనిస్టు	169	15	22	26 85,251	31 13%
5 ప్రజాసోషలిస్టుపార్టీ	45	13	13	4,81 666	5 58%
6 ప్రజాపార్టీ	12	5	—	2,40 884	2 79%
7. భారతీయ జనసంఘం	6	—	6	8,218	0 10%

"మొత్తం చెల్లిన వోట్లలో అరవై తంతు వోట్లు రావలసినవల్ల చాలామంది అభ్యర్థులు ధరావతు సొమ్ము కోల్పోవడం జరిగింది ప్రజాపార్టీ, కృషికార్ లోక్ పార్టీల అభ్యర్థులెవరూ ధరావతు సొమ్ము కోల్పోలేదు భారతీయ జనసంఘం ఆరుగురు అభ్యర్థులూ ధరావతు సొమ్ము కోల్పోయినారు వోటర్లలో ఎక్కువమంది పార్టీ అభ్యర్థులనే బలపరుస్తున్నారుకాని స్వతంత్రులను బలపరచటం లేదన్నదిగమనించడమైన"

"1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది అనిధిక్తమదరాసు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతి శాసనసభ్యులు 140 మంది ఆంధ్రరాష్ట్ర శాసనసభ్యులుగా వ్యవహరించారు. 1957 మే 26 తేదీవరకూ శాసనసభ అధికారంలో ఉండవలసింది. కాని, 1954 నవంబరులో మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని సభ ఆమోదించినందున ఆ శాసన సభ రద్దయింది. అందువల్ల ఈ ఎన్నికలు జరిగినాయి."

"మినిస్టరివర్గాల నిర్వాహక సంఘం కొత్తగా ఆంధ్ర శాసనసభకు 196 స్థానాలను కేటాయించింది పెద్యూలు తరగతులకు ఇందులో 26 స్థానాలూ, షెడ్యూలు జాతులకు 5 స్థానాలూ కేటాయించారు. మొత్తం 167 నియోజక వర్గాలకూ 107 వోటర్లు వచ్చారు కార్యాలయాలను ఏర్పాటు చేశారు మొత్తం 167 నియోజకవర్గాలతో 29 ద్విసభ్య నియోజకవర్గాలు. 138 మామూలు నియోజక వర్గాలు ఎన్నికల నిర్వహణకు మొత్తం 72,780మంది ఉద్యోగులను నియమించారు మొత్తం 1,18,96 618 మంది వోటరు వీరిలో 56,69,264 మంది పురుషులు 1955 డిసెంబరు 11 15,18 23,27 తేదీలలో ఎన్నికలు జరిగినయి"

"మొత్తం 950 మంది తరఫున 2,163 అభ్యర్థి పత్రాలు దాఖలయినవి 25 పత్రాలను తోసివేశారు. 844 మంది ఉపసంహరించుకున్నారు పోటీలేకుండా ముగురు ఎన్నికయినారు ఈ విధంగా 193 స్థానాలకూ 578 మంది పోటీచేశారు."

"పోటీ జరిగిన నియోజక వర్గాలలో మొత్తం 1, 43, 40, 875 వోటు పోటయ్యే అవకాశం ఉన్నది నూటికి 60 14 మంది వోటు చేశారు 1952 లో అనిధిక్తి మదరాసు రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో నూటికి 55 2 మంది మాత్రమే వోటు చేశారు కాబట్టి ఈ లెక్కలు నూటికి 88 శాతం వోటు చేశారు సమ్యక్రమంలోని సూచెంలో నూటికి 9 మంది వోటుచేశారు. వోటు చేసిన వారిలో నూటికి 46 14 మంది మహిళలు"

"1955 మార్చి మొదటి తేదీ 8 వ తేదీల మధ్య వోట్ల లెక్కింపు జరిగింది అంతకుముందు మాదిరి కాకుండా పోలింగులతో పూర్తి అయిన తరువాత ఈ పారి వోట్ల లెక్కింపు జరిగింది కాంగ్రెసు, కృషికార్ లోక్, ప్రజాపార్టీలు కలిసి శాసన సభ విశ్వకాంగ్రెసు పక్షాన్ని ఏర్పాటుచేయడంవల్ల కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీ లమధ్య ప్రధానంగా ఈ ఎన్నిక జరిగింది"

అంతకుముందు కమ్యూనిస్టుల కోటగా 'ఆంధ్ర' ప్రాంతం నిలుపుకొన్నందుకు ఈ ఎన్నికల పట్ల 'ప్రజాస్వామ్యతటస్థ కూటమి' కలిగింది. మొత్తం 196 స్థానాలలో కమ్యూనిస్టులు 15 స్థానాలు మాత్రమే చెచ్చినయి అయితే ఆ పార్టీకి మొత్తం 26, 85, 251 వోట్లు వచ్చినయి నూటికి 31 13 వోట్లు వచ్చినయి 1952 లో నూటికి 19 6 వోట్లు మాత్రమే ఆపార్టీకి వచ్చినయి ఈ ఎన్నికల నిర్వహణకు మొత్తం రు 85, 18, 000 ఖర్చయింది"

భాషా రాష్ట్రాల ఏర్పాటు బహుభాషా రాష్ట్రాల కోసమే

హైదరాబాదు, నవంబరు 23 "జాతీయ భావ హిందీని దేశీయ్యం గా సర్వప్రజలు అర్థం చేసుకోలిగిన వాడు ఒకభాషారాష్ట్రాలు ఏర్పడటానికి అధ్యంతరం ఉండగు ఆ ఉద్దేశ్యంతోనే భాషా ప్రయుక్తంగా ప్రస్తుతం దేశాన్ని పునర్వ్యవస్థీకరించటం జరిగింది" అని ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ కె వి. నరసింగరావు ఆంధ్ర ప్రదేశ్ ఆవతరోత్సవాల సందర్భంలో విద్యార్థులను సుద్దేశించి అన్నారు

ఆయన తమ ప్రసంగంలో ఇలా అన్నారు: "ప్రతివారూ పరిపాలనా వ్యవహారాలలో తమకు రైతువ్యాపారం గా వ్యవహరించుకోగలిగేందుకే భాషారాష్ట్రాలు ఏర్పాటయ్యాయి మనమంతా హిందీని జాతీయ భాషగా గుర్తించాం. రాష్ట్రాలన్నింటిలోనూ ప్రజలు హిందీని నేర్చుకున్నవాడు బహుభాషారాష్ట్రాలు ఏర్పడటానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు"

"ఈ విషయాన్ని గమనించి సంకుచిత ప్రాంతీయ భావాలను అలవరచుకోకుండా ఉండాలి మనందరిదీ ఒకే దేశమనే సంగతి మరచి పోకూడదు."

గ్రామీణులతో కలసి మెలసి తిరగండి

లోక్ సహాయ సైనికులకు విజ్ఞప్తి

హిందూపురం, నవంబరు 24 స్వయంగా పనిచేసుకుపోవడం నేర్చుకుని గ్రామాలలోని ప్రజలతో కలసి మెలసి వ్యవహరించి అభ్యున్నతికార్యక్రమాలకు సహాయ పడవలసిందిగా సేవా మందిరంలో లోక్ సహాయ సైనిక శిక్షణ శిబిరంలోని విద్యార్థులకు మైసూరు మంత్రి శ్రీ పూజారి విజ్ఞప్తి చేశారు.

మంత్రిశ్రీ కలూరు సుబ్బారావు తదితరులు హ్యాగతం చెప్పారు సేవా మందిరం స్వచ్ఛంద సేవకులు సైనిక బందనం చేశారు అక్కడ జరుగుతున్న కృషిని మంత్రికి కెప్టెన్ శ్రీ కొంతియ్య వివరించారు. లోక్ సహాయ సైనిక శిక్షణపట్ల మంత్రి శ్రద్ధాసక్తులను శ్రీ కొంతియ్య కృతజ్ఞత చెప్పారు

రాయలసీమ అరెమరారీ సంఘం

కర్నూలు, నవంబరు 23 రాయలసీమ అరెమరారీ సంఘం సమావేశమై దినుకు కార్యవరం ఎన్నుకున్నారు

అధ్యక్షుడు; శ్రీ వరదరు వెంకటరావు, ఉపాధ్యక్షుడు, శ్రీ రెకుందార్ లోలసీదాసు, సంయుక్త కార్యదర్శి, శ్రీ ఆవట సుందరరావు, కార్యదర్శి; శ్రీ వరదరు జీవిలేశ్వరరావు, సభ్యులు, వరదరు జయ జాగారావు, రెకుందార్ రామమూర్తి, రెకుందార్ రాజారావు గారలు.

ఖమ్మంమెట్టులో నెహ్రూ జన్మదినం

జిల్లాకలెక్టర్ శ్రీయం ఏ హమీద్ అధ్యక్షతన బాలికోన్నత పాఠశాలలో జరిగిన బహిరంగసభలో జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ తదితరు ప్రముఖులు శ్రీ నెహ్రూ జీవితాంశాలను గురించి ముచ్చటించారు. పట్టణకాంగ్రెస్ తదితర సంఘాలకూడా శ్రీ నెహ్రూ జయంత్యుత్సవం జరిపారు బడి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు ఊరేగింపులు చేశారు. (స్వ వి)

మిట్టపల్లిలో గ్రంథాలయం

కొత్తగా ఏర్పాటు

వైరా, నవంబరు 21: మధిర తాలూకా, మిటపల్లి గ్రామములో "ఆంధ్ర సాహిత్య విజ్ఞాన సమితి (గ్రంథాలయం" ఈనెల 14 వ తా ఏర్పాటయింది

మధిరతాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొణాజాగభూషణంగారు, గ్రంథాలయంవద్ద పతాకోత్సవం చేశారు ఆనంతరం వేదోక్తంగా గ్రంథాలయానికి ప్రారంభోత్సవంజరిపారు ప్రారంభోత్సవానికి ప్రాంతీయ గ్రామసేవక్, శ్రీ బి బాలయ్య, వైరా సహకారశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ విఠల్ రావు తదితర అభివృద్ధిశాఖ ఉద్యోగులూ వచ్చారు.

శ్రీ కొణాజాగభూషణం అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు పెనుమర్తి పమూరిశ్వామిసుప్రకాయల జానకిరామయ్య, జీలులక్ష్మి నరసింహారావు తదితరులు గ్రంథాలయం, పబ్లిక్ లైబ్రరీ ఉపయోగాలనువివరించి వివరంగా ఉపన్యసించారు బహిరంగసభకు పట్టుపట్ల గ్రామాలనుండి చేలాది ప్రజలు వచ్చారు ఈ గ్రామములోని ఒక పయోజన పాఠశాలలో ప్రస్తుతం యాభైమంది విద్య నేర్చుకుంటున్నారు

గ్రంథాలయానికి యీ దినుక పాలకవర్గం ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ కొండపల్లి సత్యనారాయణరావు, ఉపాధ్యక్షుడు-శ్రీ మువ్వా లక్ష్మయ్య; కార్యదర్శి శ్రీ రాయల జానకిరామయ్య సభ్యులు - శ్రీయుతులు కల్లూరి వీరరాఘవశాస్త్రి, పనకూరి అంకయ్యగారు ప్రస్తుత పాలకవర్గం వీరు శ్రీ కోటేశ్వర్లు, రుక్మాలపల్లి అప్పయ్య, పోట్లపిచ్చయ్య కీలం కోటారెడ్డి, పత్తిరోడుగు రామరాజాగారలు

మిట్టపల్లి గ్రామంలో యువకర్షక సమితి

వైరా, నవంబరు 21: మధిర తాలూకా మిటపల్లిలో యువకర్షక సమితికి ఈ నెల 14 వ తా లూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొణాజాగభూషణం ప్రారంభోత్సవం చేశారు ఉత్సవాలలో వైరా అభివృద్ధి కేంద్రం ఉద్యోగులు పాల్గొన్నారు.

వైరా పశుపాలనాభివృద్ధి శాఖ ఆధ్వర్యాన ఆటల పోటీలూ, శిక్షణదర్శనమూ జరిగినయి తల్లాడి, రామానుజపురం, నూతిపల్లు గ్రామాల విద్యార్థినీ, విద్యార్థులూ, వైరా నివాసి విద్యార్థులూ పోటీలలో పాల్గొన్నారు.

శిక్షణదర్శనంలోనూ, ఆటల పోటీలలోనూ, నెగ్గిన వారికి కొణాజాగభూషణం బహుమతులు పంచిపెట్టారు

'ఫార్మర్స్ యూనియన్ క్లబ్బు' యీ దినుక కార్యవర్గం ఎన్నికైనారు. అధ్యక్షుడు —శ్రీ మువ్వా లక్ష్మయ్య కార్యదర్శి-శ్రీరాయల జానకిరామయ్య సభ్యులు —శ్రీయుతులు కొండపల్లి సత్యనారాయణరావు, రాయల వీరరామయ్య, కొపా సూర్యనారాయణ పోట్రు బసవయ్య, పోట్రు రాఘవయ్య ముప్వా చంద్రయ్య, ముప్వా కోటయ్య కీలం రామిరెడ్డి, డి హనుమంతరావు గారలు.

గ్రంథాలయం, కళ కార్యాలయ కార్యదర్శిగా శ్రీ కీల్లుల వెంకటేశ్వర్లు నియమితులైనారు

కర్నూలు నీటిసరఫరా

మంత్రితో చర్చించాలని నిర్ణయం

కర్నూలు, నవంబరు 23 పురపాలక సంఘం శ్రీ మహాబూబ్ అలీఖాన్ అధ్యక్షతన సమావేశమై నగరానికి నీటి సరఫరా అభివృద్ధి చేయవలసిన విషయాలగురించి యీ నెలాఖరున రానున్న ఆరోగ్యమంత్రితో ఒక ప్రతినిధివర్గం చర్చించాలని నిశ్చయించారు మంత్రికి పౌరసన్మానం జరపాలని తీర్మానించారు

పురపాలక సంఘ మేనేజర్, రెవిన్యూ అధికారులు, అక్కౌంటెంట్లకు కలిపి ఒక సహకార సెట్ శాఖ ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం జారీచేసిన పుత్తర్వును సవరించేస్తూ అక్కౌంటెంట్ జీతాలను రెవిన్యూ అధికారుల జీతాలకు సమంచేస్తూ సవరించాలని, తగురీతిగా ద్వితీయశ్రేణి అక్కౌంటెంట్ జీతాలపెంపులను సవరించాలని కోరారు

విద్యుచ్ఛక్తి సరఫరాను ప్రభుత్వ స్వాధీనంచేసి పరిహారం పొందే విషయమై ప్రభుత్వంతో జరగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాల విషయం పరిశీలనకు మంత్రితో సంప్రతింపులకు టి కె ఆర్. శర్మ, కె శంకరయ్య, సులాం మహమ్మద్ ఖాన్, కె సి తిమ్మయ్య, స

బొండపల్లిలో అగ్నిప్రమాదం

విజయనగరం, నవంబరు 25: ఈ తాలూకా, కాంగ్రెసు సంఘ్యాధ్యక్షులు శ్రీ తిమిరి వెంకటాచార్యులు ఈ విజ్ఞప్తి చేస్తున్నారు: "ఇటీవల ఈ తాలూకా, బొండపల్లి గ్రామంలో గొల్లపిధి, ఏతపేరి, అగ్నిప్రమాదములవల్ల, సుమారు 150 ఇండ్లు, దాలా యిళ్లలోని ధాన్యం, బోళ్లు, వగైరాలు కాలిపోయినవి. శ్రీ పమ్మి అప్పలస్వామి తాలూకు మేకలు 25 కాలిపోయాయి. మొత్తం నష్టము పదివేల రూపాయి లుండవచ్చును. పాడు మండి పేదవారే అవుట చేత ప్రభుత్వం సత్వరం తగుసహాయము చేయించి ఆపదలోనున్న పేదజనులను రక్షించగలందులకు కోరుతున్నాము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిహ్నం

హైదరాబాదు, నవంబరు 25 ఆంధ్ర ప్రభుత్వ చిహ్నమే ఇకమీదట ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ చిహ్నంగా ఉంటుంది.

అయితే దానిలో "ఆంధ్ర ప్రభుత్వం" అని, తెలుగు ఇంగ్లీషు, దేవనాగరి లిపులలో ఉన్న మాటలకు బదులుగా "ఆంధ్రప్రదేశ్" అని పదాలు అమర్చుతారు.

హైదరాబాదు, నవంబరు 25 రాజ్ గాజా పరిశ్రమ యజమానులకూ, కార్మికులకూ మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించవలసిందిగా నగర పరిశ్రమల కార్మిక న్యాయస్థానాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరింది

యజమానులు గత నెల 6 వ తేదీన కర్మాగారాన్ని మూసివేశారు

శ్రీప్రకాశ్‌కు మద్రాసు పౌరుల వీడ్కోలు

రాజాజీ ప్రభృతుల ప్రశంస

మద్రాసు, నవంబరు 26: బొంబయి గవర్నరుగా వెడుతున్న శ్రీ శ్రీప్రకాశ్‌కు నగర ప్రముఖులు, నిన్న సాయంత్రం కార్పొరేషన్ స్టేడియంలో వీడ్కోలు జరిపి ఘనంగా వీడ్కోలిచ్చారు. శ్రీ శ్రీప్రకాశ మద్రాసు గవర్నరుగా రాష్ట్రానికి చేసిన అమూల్య సేవలను ఉద్గడిస్తూ పలువురు ఉపన్యసించారు. ప్రజల ఆదరాభిమానములు పొందిన గవర్నరు అని శ్రీరాజాజీ ప్రశంసించారు. ఈ విడ్కోలు సందర్భంలో బిందు అనంతరం వీడ్కోలు జరిగాయి.

సత్కారసభకు శ్రీ సి. రాజగోపాలాచారి అధ్యక్షత వహించారు. కేంద్ర మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, రాష్ట్రముఖ్యమంత్రి, ఇతర మంత్రులు న్యాయమూర్తులు, ఉన్నత ఉద్యోగులు, వ్యాపారప్రముఖులు, పుర పెద్దలు పలువురు హాజరయినారు.

శ్రీ సి. రాజగోపాలాచారి గవర్నరు శ్రీప్రకాశకు మదరాసురాష్ట్ర ప్రజలు తమ ప్రేమాభిమానాలను సూచిస్తూ గౌరవపురస్సరముగా యిచ్చిన వెండి పళ్లెమును కానుకగా సమర్పించి ఇలా చెప్పారు.

ప్రజలఆదరాభిమానాలు పొందిన గవర్నరు

శ్రీ శ్రీప్రకాశ గవర్నరుగా వున్నంత కాలం యీ రాష్ట్రప్రజల అభిమానాన్ని, ప్రేమను చాలా మూటగొన్నారనే సంగతి అందరికీ తెలిసినదే. అయనయెడల ప్రజల గౌరవాభిమానాలు దినదిన ప్రవర్ధమానం అవుతూ వచ్చాయి. శ్రీప్రకాశకు వారు 85 యేండ్లనుంచి మిత్రత్వముంది. మనకు స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశంలోని అన్ని భాగాలు ఏకంగా వ్యవహరించాయి. శ్రీ ప్రకాశ అప్పటినుంచి దేశానికి అమోఘసేవ చేస్తూ ఉన్నారు. గవర్నరుగా అయన యీ రాష్ట్రానికి చేసిన సేవ అపారమవాలి. అట్టి వ్యక్తులు రాష్ట్రాధిపతులుగా మనకు రావడం వల ఉత్తర హిందూస్థానం వారి పట్ల దాక్షిణాత్యులలో కొందరికి కల దురభిప్రాయాలు తొలగగలవు. మన రాష్ట్రం యిప్పుడు చిన్న దైపోయింది. చిన్న రాష్ట్రంనుంచి ఒక పెద్ద రాష్ట్రానికి అయన వెళుతున్నారు. అక్కడ అయన భాగ్యాతిలు ఎక్కువగా నే ఉంటవి. శ్రీ ప్రకాశ పద్దు జాలు అక్కడి భాగ్యతిలను నిర్వహించటానికి ఉపకరించగలవు. అయన ఎక్కడ ఉన్నా మద్రాసు పౌరులు శ్రీ ప్రకాశను గౌరవాభిమానాలతో జ్ఞాపకం ఉంచుకోగలరు."

సద్గుణ సంపన్నుడు

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. రాజమన్నార్ శ్రీ ప్రకాశ సౌజన్యం, సౌశీల్యం, సౌహార్దం, సమదృష్టి, సంస్కారం మొదలైన సద్గుణాలు కలవారనీ అయన యీ రాష్ట్రంలో జాలు గేండ్లుగా చేసిన సేవ మూలాన ప్రజల ఆదరాభిమానాలను చాలా మూటగొని మనలను విడిపోవడి పోతున్నందుకు ప్రతివారు విచారపడగలరని అన్నారు.

శ్రీ యం. ఎ. ముత్తయ్య చెట్టి మాట్లాడుతూ, శ్రీ ప్రకాశ దేశసేవలో గొప్ప త్యాగం చేసినవారనీ అయన మద్రాసుకు గవర్నరుగా వచ్చినపుడు ఉండిన రాజకీయ పరిస్థితి వారు సమర్థతతో ఎక్కబెట్టి రాష్ట్రానికి సేవ చేశారని అన్నారు.

సుస్థిర ప్రభుత్వ మేర్పడ్డానికి తోడ్పడ్డారు

శ్రీ సి. సుబ్రహ్మణ్యం యిలా చెప్పారు: "మద్రాసు రాష్ట్ర రాజకీయాలలో జనుక క్లిష్టస్థితి ఏర్పడ్డప్పుడు శ్రీ ప్రకాశ గవర్నరుగా రావడం జరిగింది. అప్పుడు గవర్నరుపాలన ఏర్పడు నేమో నని భయం కూడా ఉండింది. శ్రీ ప్రకాశ అపుడు తిను దూరదృష్టితో ప్రభుత్వబాధ్యతను వహించాల్సిందిగా శ్రీ రాజాజీని ఒప్పించారు. అటువంటి చారిత్రాత్మక కార్యమునకు గవర్నరే బాధ్యత వహించి సాధించారు అయనే అపుడు ఉండకపోతే శ్రీ రాజాజీని ముఖ్యమంత్రిత్వాన్ని ఒప్పకోమని ఒప్పించగలగడం సాధ్యమై ఉండేది కాదు. ఆ దర్యాలల్ల యీ రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడి అప్పటినుంచి రాష్ట్ర పాలన సక్రమంగా సాగటానికి అయన ప్రోత్సాహమిస్తూ వచ్చారు ఈ విషయంలో అయన చేసిన సేవ రాష్ట్రప్రజలు ఎన్నటికీ మరవజాలరు. శ్రీ ప్రకాశ యీ రాష్ట్రానికి చేసిన అమోఘ సేవకు ప్రజల కృతజ్ఞతలు. అయన మనలనుండి బొంబాయికి వెళ్లిపోవడం మనకు విచారంకలిగిందనకమానదు. శ్రీ ప్రకాశకు సుఖము మనశ్శాంతి యిచ్చి యింకా అనేక ఏండ్లు దేశసేవ చేయటానికి అవసరమైన బలము ఇవ్వాలని దేవుని ప్రార్థిస్తున్నాను."

శ్రీమతి యస్. అంబుజమ్మాళ్ హిందీలో మాట్లాడుతూ గవర్నరు శ్రీ ప్రకాశ గుణగణాలను పొగుడుతూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి సహాయపడటానికి సాధ్యమైనంతవరకు అయన కృషి చేశారని అన్నారు

నారాకకు రాజాజీయే కారణం

గవర్నరు శ్రీ ప్రకాశ రాష్ట్రప్రజలు తెలిపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతను తెలుపుతూ యిలా చెప్పారు.

"రాజాజీ సంపూర్ణ ఆదరణ అభిమానం ఉండనిపక్షంలో మద్రాసు రాష్ట్రగవర్నరు పదవిని స్వీకరించటానికి వచ్చియుండేవాణ్ణికాను. ఈ రాష్ట్రంలో శ్రీ రాజాజీ అంతటి ఘనుడు ఉన్నందున ఎటువంటి రాజకీయ క్లిష్ట సమస్యలనుగాని పరిస్థితినిగాని సులభముగా పరిష్కరించవచ్చునని నే ధైర్యంతో నేను యిక్కడకు వచ్చాను అప్పటి క్లిష్ట స్థితిలో ముఖ్యమంత్రిత్వాన్ని వహించటానికి శ్రీ రాజాజీ గొప్ప త్యాగబుద్ధితో ఒప్పుకొన్నారు. గవర్నరుగా నేను చేయగలిగిన కొద్ది సేవకూడా అధికారం వహించిన శ్రీ రాజాజీ, తరువాత శ్రీ కామరాజ్ యితర మంత్రులు యిచ్చిన సహకారం మూలానే సాధ్యమైంది. మద్రాసుకు నేను గవర్నరుగా వచ్చినపుడు యిక్కడి వారికి అపరిచితుడుగా ఉన్నప్పటికీ మద్రాసు రాష్ట్రానికి మా కుటుంబానికి దాదాపు 200 యేండ్లనుంచి ఏదో విధంగా సంబంధం ఉండింది నా పూర్వీకులు మనుక ఈస్ట ఇండియా కంపెనీ కాలంలో యిక్కడికి వచ్చి సంబంధం ఏర్పరుచుకొని ఉండినారు. నా తండ్రికి దివ్యజ్ఞాన సమాజంద్వారా మరి విడుయికంగా మద్రాసుతో సంబంధం ఉండింది. నేను మీకు అపరిచితునిగా వచ్చినా యీ రాష్ట్ర ప్రజల వారి ప్రేమాతిశయాలను నా పై త్వరలో చూచినారు నేను చేయగల్గిన కొద్ది సేవల్ల మీ అందరి అభిమానాలను చూరగొన్నందుకు నాకు సంతోషం కలుగుతోంది. మద్రాసు కళలు సంగీతం నాటకాలు నృత్యం సంస్కృతి మొదలైన ప్రతి విషయంలో ఖ్యాతి వహించి ఉన్నది. భారతదేశం పూర్వ సంస్కృతి కళావిశిష్టతల ఔన్నత్య, తెలుసుకోటానికి ఉత్తరదేశంవారు దక్షిణ దేశానికి రావాలి. మద్రాసులో నేను గడిపిన యీ సంవత్సరాలు నాకు చాలా ప్రయోజకరముగా ఉంటూ ఉన్నవి నాన్ని కలిగించినవి మీ అందరి ప్రేమాభిమానాలను మీరు నా పుత్రి వియోగ సమయంలో చూపి దుఃఖోపశమనం కలిగించినందుకు మీ అందరికీ కృతజ్ఞుణ్ణి.

మద్రాసు రాష్ట్రం యిపుడు చిన్నదైపోయింది. ఈమార్పులను రాష్ట్ర ప్రజలు శాంతియుతంగా అంగీకరించి యితర రాష్ట్రాల వారికి మార్గదర్శకులై నారు. భాష, వర్ణ విభేదాలు ప్రాంతీయ విభేదాలు ఉత్తర దక్షిణ విభేదాలన్నీ విస్మరించి దేశ సమైక్యత కొనసాగటకు మీరు ఆదర్శవంతులు కావాలని కోరుతున్నాను"

మేయరు శ్రీ వి. ఆర్. రాజుగారి ధన్యవాదాలు సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ గెజెట్

హైదరాబాదు, నవంబరు 26: "ఆంధ్రప్రదేశ్ గెజెట్"ను ప్రభుత్వం ప్రతి గురువారం ఇక్కడనుంచి ప్రచురిస్తుంది.

ప్రభుత్వ అవసరాలను బట్టి అసాధారణ గెజెట్‌లు వెలువడుతాయి.



బర్మా మాజీ ప్రధాని శ్రీ ను, ఒరిస్సాలోని కొద్దిపేట్లను చూడడానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి డాక్టర్ మహతాబ్ స్వాగతం.

భారతదేశానికి అమెరికా పంపుచేసిన గోధుమను అమెరికా ప్రతినిధి శ్రీ కార్ల్ రెట్, భారత ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణప్పకు అందించారు. మధ్యనున్నవారు బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్.

ఎన్నికలలో పి. ఎస్. పి వైఖరి

అవసరమైతేతప్ప పొత్తుకుదరదని ఆలోచన

బెంగళూరు, నవంబరు 25. కాంగ్రెస్‌తోగాని కమ్యూనిస్టులతోగాని, మతతత్వపక్షాలతోగాని వచ్చే ఎన్నికలలో సంబంధం పెట్టుకోరాదని, పార్టీలు చేసుకోరాదని ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం ఒకతీర్మానాన్ని తయారుచేసింది. ఇది ఇక్కడ జరుగుతున్న ఈపార్టీ మహాసభలో చర్చకు వస్తుంది

అయితే అవసరమైన సందర్భాలు అరిస్తే ఏర్పడ్డప్పుడుమాత్రం వివిధ ప్రతిపక్షాలతో వీరు సంబంధాలు పెట్టుకుంటారు అట్టి సందర్భాలలో అయాపక్షాలతో ఒప్పందాలు కుదుర్చుకు నేందుకు తగిన అధికారాన్ని కార్యవర్గానికి ఇస్తేబాగుండగలదని ఈతీర్మానం ఈ మహాసభను కోరుతున్నది

కాంగ్రెసు ప్రభుత్వంపై విమర్శ

ఇవ్వాళ ఈ మహాసభలో మాట్లాడుతూ ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ నంగాదరణ్ సిద్ధా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అవినీతిపరమైన ప్రభుత్వంగా వర్ణించారు. అసమర్థమైన ప్రభుత్వంగా వర్ణించారు. కాంతియుతమైన పద్ధతులద్వారా ఈప్రభుత్వాన్ని పడగొట్టాలన్నారు.

దేశంలో కాంగ్రెసు అధికారాన్ని పుక్కిలించి మింగుతుంది. ఇది ప్రజాస్వామ్య జీవితానికి చెడ్డ అంటూ గూడా ఈయన ఉపన్యసించారు.

ఈయన ప్రసంగంలో కమ్యూనిస్టులను గూర్చిన విమర్శగూడా వుంది. ఈ కమ్యూనిస్టులు ఇంకా రష్యా బంటులుగా పనిచేస్తున్నారు అన్నారు.

దేశంలో బలమైన ప్రతిపక్షం అభివృద్ధి చెందాలని, అప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ కొనగలదని గూడా శ్రీ సిద్ధా ఈ సందర్భంలో విశదం చేశారు

ఈ సభకు జాతీయవందలమంది ప్రతినిధులు వచ్చారు విదేశాలనుండిగూడా సౌజన్య ప్రతినిధులు కొంతమంది వచ్చారు. సభవారు చేరు ఆచార్య నరేంద్రదేవ మరణానికి సంతాపం తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

కమ్యూనిస్టు పార్టీనుంచి రాజీనామాలు

గుంటూరు, నవంబరు 22: కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానాలపట్ల నిరసనగా పార్టీ సభ్యత్వానికి రాజీనామా విచ్చినట్లు పటణాళ సభ్యులు షేక్ హుస్సేన్, గొట్టుముక్కల పుల్లయ్య గారలు ప్రకటించారు. కింద పేర్కొన్న 18 మంది కూడా పార్టీలో తిమపగల సంబంధం త్రెంపుకున్నారు.

శ్రీ యాతులు: కొత్తరాములు, కేవరకొండ కోటయ్య, యస్. నారాయణ, ధేనుకొండ సత్యనారాయణరాజు, కొత్తి తిరుపతయ్య, మిద్దె కాశ్యాల్, కలకొయల రాఘవులు, షేక్ మస్తాన్, బత్తుల సురపయ్య, షేక్ జానకి పాహెబ్, డి. ఏసు, డి యూనస్, షేక్ సుభాన్ పాహెబ్, కందర్ల పిల్లయ్య, మేరం వరకింహం, వాడాల ఆంధోనీ, వంకె జానర్, పెద్దేటి రాములు.

కూరాడలో అభివృద్ధి కార్యక్రమాలు

గ్రామస్థుల సమ్మతి

బందరు, నవంబరు 23 గుడివాడ తాలూకా కూరాడ గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలకు అందజాపేసిన ఖర్చులో సగం సగదు రూపంలోను, శ్రమదానం రూపంలోను యిచ్చుటకు తీర్మానించుకొని యీ పనులను చేయించి పెట్టవలసిందిగా అఖిల భారతి భారతి సేవక సమాజమువారికి గ్రామస్థులు దరఖాస్తులు పంపుకొన్నట్లు తెలిసింది. ఆ గ్రామములో మురుగు పారుదలకు మురుగు కాల్వల త్రవ్వకము భారతి సేవక సమాజమువారు పనే మూర్చి పెలమండి ప్రారంభిస్తారని స్థానిక సేవక సమాజ కన్వీనరు యస్. కృష్ణజీ గారు తెలియజేస్తున్నారు. కూరాడ గ్రామమునకు పంచాయతీ లేనందున నిబంధనలప్రకారం కాక్కలిక పంపుకొనడానికి దిగువవారితో ఏర్పాటు చేయడమైనది. కూరాడ రామచంద్రరావు(అధ్యక్షుడు) కాయల కోటీశ్వరరావు (ఉపాధ్యక్షుడు) యితర సభ్యులు శ్రీయుతులు కూరాడ హనుమంతరావు, దాసరి కాపయ్య, పేకల రంగబ్రహ్మంగార్లు.

తుమ్మపాలలో తాగి తందనాలు

అనకాపల్లి, నవంబరు 24 అనకాపల్లి పోలీసులు ఇటీవల తుమ్మపాల గ్రామములో పెద్దయెత్తున దాడిచేసి తాగినవారిని 86 మందిని, మురుగు అమ్మేవారిని ప్రజాపనకారంతో పట్టుకున్నారు. (స్వ. వి.)

తాడిపత్రి పురపాలక సంఘ సమావేశం

తాడిపత్రి, నవంబరు 22: పురపాలక సంఘం పేదు పనూపేళ్లకై కమీషనరు శ్రీ వి. కేశవ పరీక్ష ప్రాదుటూరుకు బదిలీ అయినందున 1955 60 ప్రభుత్వ ఋణపత్రాలు అమ్మడానికిగాని ఇతర రక్షా మార్పుడానికిగాని అధికారాన్ని క్రొత్త కమిషనరు శ్రీ వరప్రసాదరావు కిస్తూ తీర్మానించారు. ఈ పత్రాల విలువ రు 2 వేలు.

పట్టణ ప్రధాన రోడ్డు సంఘానికి శ్రీ జి. శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. బస్సుస్టాండుకు 140 సెంట్ల భూమిని కొనుగోలుచేయడానికి ఆమోదించారు.

మీరు ఎప్పుడు రుచి చూడని చాలా మంచికాఫీ...

పేర్పు ఎవ్రలేబిల్ ప్యూర్‌కాఫీ మీకు కోరక తప్పదు. ఎందుకు

కాఫీగింజల్ని వేపి కమ్మని కాఫీకూడ విత్తును. ప్రతి ప్యాకెట్‌పై పేర్పు పేరు చూచి మరీ కొనండి. పొడవైన కాఫీకప్పు అదే మీగ్గారంటే దాని ఆకారదమను చెడకుండా గాలి దొరకట్లు ½ పా. 1 పా 3 పా. 7 పా. 14 పా. & 20 పౌనుల టిన్నులలో ప్యాక్ చేయబడినది.

పేరే ఒక టిన్నుకొనండి. ఎవ్రలేబిల్ ప్యూర్ కాఫీకే కోరండి.

ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్,
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా

డిస్ట్రిబ్యూటర్లు: కర్నూలు వారు కుడుగు కృష్ణయ్యశెట్టి & సన్ జనరల్ మర్చంట్సు. కర్నూలు పోస్టు నెం. 46.
డిస్ట్రిబ్యూటర్లు: ఆదోని: మెసర్సు ఎం. హెచ్ గుప్తా & కంపెనీ జనరల్ మర్చెంట్సు. పోస్టుబాక్సు నెం 8. ఆదోని.

Stanes
పేర్పు ఎవ్రలేబిల్ ప్యూర్ కాఫీ
ప్రతి యొక్కరు కొనదగు చక్కని కాఫీ

విరేచనము క్రమంగా లేనప్పుడు

లాక్సిల్ వాడండి

వాకలేట్ మాదిరి చక్కగా, రుచిగా ఉండు పేది ఔషధము

బెంగాల్ కెమికల్
కలకత్తా:బొంబాయి:మద్రాస్

మద్రాసు స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
M/S. ఆర్. ఎల్. గాంధర్ & కో; 69, ఫందర్ వీధి, మద్రాసు.
ఆంధ్ర స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు: M/S. సత్యనారాయణ ఫార్మసీ, కుమ్మరివీధి, విజయవాడ-1, & విజయనగరం.



నవంబరు రెడ్ క్రాస్ సెలయని జ్ఞాపక ముంచుకొని విరాళములను ధారాళముగా నివ్వండి

మహబూబ్‌నగరంలో గంజ్ పేట పునర్నిర్మాణం

పథకానికి రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం

హైదరాబాదు, నవం 25: మహబూబ్ నగరంలోని గంజ్ ప్రాంతం చాలా ఇరుకుగా ఉన్నందువల్ల వ్యాపారస్తుల సహకారంతో పోయపల్లి ద్వారం దగ్గర కాళీ స్థలాలలో ఆ పేట మంతటినీ తిరిగి నిర్మించడానికి పురపాలక సంఘం ఒక పథకం తయారు చేసింది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పథకాన్ని ఆమోదించింది. క్రొత్తగా కట్టే పేట రెండు, మూడు నెలలలో తయారవుతుంది.

కలరా మశూచి సోకి 22 మంది మరణం

హైదరాబాదు, నవంబరు 25: ఈ నెల పదవ తేదీతో అంతమైన వారంలో కర్నూలు, అబూరు తాలూకాలలో 85 మందికి కలరాతగిలి 18 మంది మరణించారు

ఆళ్ళగడ్డ, నంద్యాల తాలూకాలలో 14 మందికి మసూచికం పోక ముగ్గురు మరణించారు.

శ్రీకాకుళంజిల్లా పాలూరు తాలూకాలో ఏడుగురికి కలరాతగిలి ఆరుగురు మరణించారు.

అన్నిచోట్లా ప్రజారోగ్యశాఖ తగు చర్యలు తీసుకొంటోంది.

రాష్ట్రంలో పశుజాడ్యాలు

హైదరాబాదు నవంబరు 25: ఈ నెల 10 వ తేదీతో అంతమైన వారంలో కర్నూలుజిల్లా బనగానపల్లి, ఏలుగొండ పాలెం ప్రాంతాలలో 16 పశువులకు జ్వాధి పోకవాటిలో 18 మరణించాయి అనంతపురం జిల్లా కదిరి, కృష్ణా జిల్లా ఇందిరు, నందిగామ తాలూకాలలో కూడా పశువుల జ్వాధులు ఉన్నాయి.

ఈ తాలూకా లన్నింటిలోనూ పశు వైద్యశాఖ తగుచర్యలు తీసుకుంటోంది.

1 నవంబరు క్రితం రాజప్రముఖ్ ఉత్తరువులు

హైదరాబాదు, నవంబరు 25: ఈ నెల 1 వ తేదీ క్రితం రాజప్రముఖ్ జారీచేసిన ఉత్తరువులు యథాతథంగా ఆ తేదీ అనంతరం కూడా తెలంగాణా ప్రాంతానికి వర్తిస్తాయని భారత రాజ్యాంగం 229 వ నిబంధన ననుసరించి గవర్నర్ శ్రీ ఎం చెంచయ్య ప్రకటించారు.

ప్రాథమికోపాధ్యాయుల వినతి

కర్నూలు, నవంబరు 22: జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ్య శ్రీ యస్. వెంకటశెట్టి అధ్యక్షతన ఈ నెల 18 వ సమావేశమై కేంద్రప్రభుత్వ ప్రకారం జీతాలు పెంచాలని విద్యార్థుల పనకు హాజరు సంఖ్య పుతిత్వము పూర్తిగా రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ప్రాథమిక పాఠశాలలన్నిటిని ప్రభుత్వమే వశపరచుకొని నిర్వహించాలని కోరారు మాతృ కార్యవర్గానికి యీ విషయ వారిని ఎన్నుకున్నాడు.

అధ్యక్షుడు—శ్రీ యం. శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షుడు-శ్రీ వి యస్ గోపాలం, కార్యదర్శి-శ్రీ వి. నారాయణస్వామి, సహాయ కార్యదర్శి—శ్రీ డి. సత్యనారాయణరావు, సభ్యులు—పి. జాగధూషణం, వి. విజయ్య, యం. యస్. రహీమాన్, పి సుబ్బారావు, యస్. వెంకటశెట్టి, యస్. సి. యల్. వి. నరసింహాచార్యులు గారలు.

పాలకొల్లు పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు

పాలకొల్లు, నవంబరు 25: పురపాలకసంఘ ఉపాధ్యక్షుడుగా శ్రీ కరిమెరక రామనర్సింహము ఉద్యోగ నియామకాల సంఘసభ్యుడుగా శ్రీ బొండాడ లక్ష్మీనర్సింహస్వామి కంట్రాక్టర్ల ఉపసంఘం సభ్యుడు శ్రీ మూలెం నర్సింహమూర్తి ఏకగ్రీవముగా ఎన్నిక అయినారు.

తాడేపల్లి పురపాలక సంఘ సమావేశం

తాడేపల్లి, నవంబరు 22: పురపాలక సంఘం పేదు పనూపేళ్లకై కమీషనరు శ్రీ వి. కేశవ పరీక్ష ప్రాదుటూరుకు బదిలీ అయినందున 1955 60 ప్రభుత్వ ఋణపత్రాలు అమ్మడానికిగాని ఇతర రక్షా మార్పుడానికిగాని అధికారాన్ని క్రొత్త కమిషనరు శ్రీ వరప్రసాదరావు కిస్తూ తీర్మానించారు. ఈ పత్రాల విలువ రు 2 వేలు.

పట్టణ ప్రధాన రోడ్డు సంఘానికి శ్రీ జి. శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. బస్సుస్టాండుకు 140 సెంట్ల భూమిని కొనుగోలుచేయడానికి ఆమోదించారు.

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ కార్తిక బి॥ దశమి 1956 సం॥ నవంబరు 27 మంగళవారం సూ॥ దశమి 14-38 ఉ॥ శ॥ 11-22 వర్జ్యం 19 37 ల 21-11 వ.
బహు ఏకాదశి నవంబరు 28 బుధవారం బహు ఏకాదశి 18-38 ఉ॥ శ॥ 10.56 వర్జ్యం 18-56 ల 20 32 వ.

ఆంధ్రపత్రిక

ఒకరికి యిచ్చి యొకరింటికి
కవరుపై వ్రాసియున్న పేరు మరియొకరికి కలిగి యా
పొరుగుకు వచ్చి చేయుచునికి
కలతయుక్తుడు తరచుగన్న కవియుంటెట్లన్
(మహాకవి కవి)

శ్రీ దుర్ముఖి సం॥ కార్తిక బి॥ దశమి
మంగళవారం

సమితి హెచ్చరిక

ఈజిప్టునుంచి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్ సేనలు తక్షణం వైదొలగాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం మరొకసారి తీర్మానించినది. సేనలను ఇంతవరకూ ఉపసంహరింపనందుకు యీ మూడు రాజ్యాల ప్రవర్తనను సమితి సర్వసభ్యసమావేశం తీవ్రంగా నిరసించినది. సేనల ఉపసంహరణ పూర్తి అయితేగాని సూయజ్ కాల్వ మరమ్మత్తు పనిని ప్రారంభించడానికి వీలుండదు. సూయజ్ కాల్వద్వారా తిరిగి నౌకలరాకపోకలు మామూలుగా జరిగేవరకు అనేక రాజ్యాలు ఇటు ఆసియాలోనూ, అటు యూరప్‌లోనూ అనేక యిబ్బందులకు లోనుకావలసి వుంటుంది. ఇప్పటికే అనేక దేశాల ఆర్థికవ్యవస్థ పశ్చిమాసియా పరిస్థితులవల్ల బాగా దెబ్బతిన్నది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశము అమోదించిన తీర్మానము ఈ రాజ్యాల అందోళనను వ్యక్తంచేస్తున్నది. సూయజ్ కాల్వ మరమ్మత్తుకు సంబంధించిన కార్యక్రమాన్ని సాగించేందుకు ఐక్యరాజ్య సమితి కార్యదర్శికి అధికారం ఇస్తూ కూడా సర్వసభ్యసమావేశం తీర్మానించినది. కాల్వ మరమ్మత్తు త్వరగా జరగడానికి ప్రస్తుతం వున్న అవరోధాలు అన్నీ తొలగాలి. ప్రధానమైన అవరోధం విదేశీసేనలు. కనుక ఈ సేనల తొలగింపు తక్షణం జరగాలని సమితి తిరిగి తిరిగి తీర్మానించవలసివస్తున్నది.

ఈజిప్టునుంచి సేనలను ఉపసంహరించడానికి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్‌లు అంగీకరించినవి. బ్రిటన్ భాంధసంగా ఒకపటాలాన్ని ఉపసంహరించినది. సమితిసేనలు క్రమంగా ప్రవేశిస్తూవుంటే ఆ ప్రాంతాల నుంచి బ్రిటిష్, ఫ్రెంచి సేనల ఉపసంహరణ జరుగుతుందని బ్రిటిష్ ప్రతినిధులు ప్రకటించారు. ఇది కేవలం కాలహరణమని, ఇతర విషయాలతో నిమిత్తంలేక బ్రిటన్, ఫ్రాన్సులు వెంటనే సేనలను ఉపసంహరించాలని సమితి తీర్మానం కోరుతున్నది. ఈ తీర్మానాన్ని అమెరికా కూడా బలపరచడం వల్ల బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్‌లకు క్లిష్టపరిస్థితులు యేర్పడి వుండవచ్చును. 'మధ్యప్రాచ్యం' లో జరిగిన తుదాక్రమణ విషయమై అమెరికా మొదటినుంచీ తీవ్ర విధానాన్నే అనుసరిస్తున్నది. బ్రిటన్, ఫ్రాన్సుల వైఖరిమార్పుకు రష్యా హెచ్చరికకంటే అమెరికా వైఖరే ముఖ్య కారణమని చెప్పవచ్చును. సమితి సర్వసభ్యసమావేశం క్రిందటి వారాంతంలో చేసిన తీర్మానాన్ని బ్రిటన్, ఫ్రాన్సులు అమోదించకపోయినా, అమలు చేయక తప్పదు. సేనల ఉపసంహారణకు సమ్మతించిన తరువాత వెంటనే ఉపసంహరించడం గౌరవప్రదంగా వుంటుంది. బ్రిటన్, ఫ్రాన్సులలో విపరీతమయిన పెట్రోలుకొరత ఏర్పడినది. దేశ ఆర్థిక వ్యవస్థలు కూడ బీటలు వారినవి. సేనలను తక్షణం ఉపసంహరించినగాని బ్రిటన్, ఫ్రాన్సులకు అమెరికా నుంచి ఏ సహాయమూ లభించదు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ ఏర్పాటు సమన్వయించి అమెరికా సప్లయి చేసిన ఆయుధాలను బ్రిటన్, ఫ్రాన్సులు ఈజిప్టులో ప్రయోగించినట్లు స్పష్టం కావడంవల్ల, పశ్చిమాసియాలో తిరిగి మామూలుపరిస్థితి ఏర్పడేటట్లు, దురాక్రమణదారులు ఆ ప్రాంతంనుంచి పూర్తిగా, తక్షణం వైదొలగేటట్లు చూడవలసిన నైతిక బాధ్యత అమెరికాకు వున్నది కనుకనే అమెరికా అసాధారణమైన పట్టుదలతో వ్యవహరించినది. బ్రిటన్, ఫ్రాన్సులు స్వీయప్రయోజనాన్ని గమనించి అయినా సమితి తీర్మానాన్ని పాటించాలి.

మంత్రివర్గంలో గోపాలరెడ్డి చేరిక

ముఖ్యమంత్రికి సమాధానము

హైదరాబాదు, నవంబరు 26: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో చేరడానికి సంసిద్ధత వెల్లడించారు, శ్రీ గోపాలరెడ్డి, విన్నపాత్రి ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి వర్తమానం పంపినట్లు తెలిసింది. 29 పొయంత్రము గాని, 30 ఉదయం 11 గంటలకు గాని, శ్రీ గోపాలరెడ్డి మంత్రివర్గపదవి ప్రమాణ స్వీకరిస్తారని ఆశిస్తున్నారు. శ్రీ గోపాలరెడ్డితో పాటు, మంత్రివర్గంలో చేరవలసిన మరొకరి విషయం శ్రీ గోపాలరెడ్డి చేరిక నిర్ణయించకపోవడం పంథపరుని భావిస్తున్నారు. ఆంధ్ర నుంచి మరొక మంత్రి కావలసివుంటే, శ్రీ సంజీవరెడ్డి తెలంగాణాలో తమకు బలపర్చేవారి నుంచి ఒకరిని మంత్రిగా నియమించవచ్చును అని యిక్కడి అనుకొంటున్నారు.

భారత బృందం తొలి విజయం

14 గోలులతో ఆఫగనిస్థాన్‌పై గెలుపు

మెల్బోర్న్, నవంబరు 26: గ్రూప్ ఎ. హాకీ పోటీలో భారతదేశం ఇవాళ ఆఫగనిస్థాన్‌ను 14-0 గోలులతో చిత్తుగా ఓడించి, సెమీ ఫైనల్స్‌కు అర్హత సంపాదించింది. పిటిలో 11 గోలులు ఉత్తరార్థంలో కొట్టింది.

కొత్త రికార్డులు

కాస్య ప్రతిభా ఖరీదీ పోటీలలో పన్ చేసిన కాపరిక్రీడలో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు ఇతను విసిరినదూరం 281 గజాల 2½ అంగుళాలు.

అమెరికా ప్రతినిధి టామ్ కోహ్ కొత్త ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.

సైక్లింగ్ పిటిలో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.

మిస్ లీలారావు

మొన్న మూడుమీటర్ల పోటీలో పాల్గొంటూ కాలు జారి పడిపోయిన భారత ప్రతినిధి మిస్ లీలారావు 24 గంటలు విశ్రాంతి తీసుకోవలసివచ్చింది. ఇప్పుడు ఆమె ఆరోగ్యం బాగుపడినట్లు తెలుస్తున్నది.

మెల్బోర్న్ పత్రికలన్నీ, మొన్న ఆమె చిత్రాలను, ఒక్కొక్క పుటలో వ్రాయడం మొదలించి, ఆమె త్వరగా కోలుకొని మరొక పోటీలలో పాల్గొనాలని ఆకాంక్షలు తెలిపాయి.

ఇవాళ జరిగిన 7 సైక్లింగ్‌లో ఐదింటి ఫలితాలు ప్రకటించారు. వీటిలో అమెరికా మూడు పతకాలు, ఆస్ట్రేలియా రెండు పతకాలు సంపాదించుకున్నాయి.

ఢిల్లీకి లామాల రాక

నెహ్రూ ప్రభృతుల స్వాగతం

న్యూఢిల్లీ, నవంబరు 26: టిబెట్ దేశాధిపతులు శ్రేయోతులు దలై లామా, పంచన్ లామాలు, 2500 బుద్ధ పరినిర్వాణ జయంతి ఉత్సవాలలో పాల్గొనేనిమిత్తం యీ మధ్యాహ్నం యిక్కడికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ప్రధాని శ్రీ నెహ్రూ, ఉప రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, బర్మా విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ సు, శ్రీమతి ఇందిరా గాంధి, విదేశీ రాయబారులు కేంద్ర మంత్రులు వందలకొద్దీ బౌద్ధ విద్యార్థులు దలైలామా ప్రభృతులకు స్వాగతం చెప్పారు.

టిబెట్ అధిపతి విమానంలో నుంచి బయటికి రాగానే "దలైలామా జిందాబాద్" అని ప్రజలు జయజయధ్వానాలు చేశారు. శ్రీ నెహ్రూ, డా॥ రాధాకృష్ణన్ ఉభయులు, లామాలకు వారి పరివారానికి బౌద్ధ ధర్మం ప్రకారం తెల్లని ఉత్తరీయాలను, పుష్పగుచ్ఛాలను బహూకరించగా వారు వివిధ దేశాలనుంచి తిరిగి యిచ్చివేశారు.

పిల్లలు పూలదండలు మరియిస్తూ స్వాగతగీతాలు గానం చేశారు. పిల్లలకు లామాలు సైనిక వందనం స్వీకరించారు.

డా॥ రాధాకృష్ణన్ యీ సంఘటనను పరిశీలిస్తుండ మైదిగా అభిప్రాయపడ్డారు భారతదేశంలో యిప్పటివరకు పురాణ పురుషులుగా భావిస్తూ వచ్చిన శ్రీ దలైలామా యిప్పుడు ప్రజల మధ్యకు వచ్చారని చెప్పారు.

వీరి రాక ఘనతగా భారత, టిబెట్ దేశాల సంబంధ బాంధవ్యాలు పటిష్టం కావలసిన అవసరం వున్నదని అభిప్రాయపడ్డారు.

తమకు జరిగిన యీ సత్కారానికి శ్రీ దలైలామా కృతజ్ఞత తెలియజేశారు.

తర్వాతి వీరు తమ విడిదికి ఏర్పాటైన హైదరాబాదు భవనానికి తరలి పోయారు.

పంచన్ లామా రాక

నిమ్మట సరి అరగంట సేపటికి శ్రీ పంచన్ లామా, పరివారపదమేతంగా విచ్చేశారు. వీరికి లోక్ సభాపతి శ్రీ మావలంకర్ అపూర్వ స్వాగతం చెప్పారు.

అయన నిర్మాణమహారాజా తమ కాదుకు, కోడలితో పాటు యిక్కడికి వచ్చినప్పుడు వీరి గౌరవార్థం 15 పౌర్ణమి తుపాకులను పేల్చారు.

శ్రీ దలైలామా టిబెట్ ప్రజలకు తరి పరిహరుడా.

అంతర్జాతీయ న్యాయసంఘం

ఆసియా ఆఫ్రికాదేశాలకు స్థానాలివ్వాలని విజ్ఞప్తి

సమితి కార్యాలయం, నవంబరు 26: అంతర్జాతీయ న్యాయసంఘానికి అదనంగా కేటాయించనున్న అయిదుస్థానాలలో మూడింటిని ఆసియా ఆఫ్రికా దేశాలకు ప్రత్యేకించాలని, సమితి న్యాయ వ్యవహారాల సంఘంలో భారతదేశం కోరింది.

పోలండులో విప్లవ యువజన సంఘం

వార్సా, నవంబరు 26: పోలండులో విప్లవ యువజన సంఘం స్థాపించబడినట్లు పోలిష్ కార్యాలయం పత్రికా సమావేశంలో తెలియజేస్తున్నది.

24 గంటల పాటు సమె విరమణ

బుడాపెస్టు, నవంబరు 26: బుడాపెస్టు కార్మికులు 24 గంటల పాటు మార్గం పరిశ్రమలో జరిపిన సమె విరమించారు. తమ కోర్కెలు తీరకపోతే తిరిగి తమ పని ప్రారంభిస్తామని ప్రకటించారు.

అమెరికా రేవు పనివారి సమె విరమణ

న్యూయార్క్, నవంబరు 26: అమెరికా రేవు పనివారు తమ్మెను ఉపసంహరించారు. ప్రభుత్వం న్యాయస్థానం నుండి నిలుపుదల ఉత్తర్వు తెచ్చిన మరుక్షణమే ఇది అగింది.

ఆంధ్రరాష్ట్రం నిర్వివాద భాషాప్రాంతం

చిత్తూరుజిల్లా పూర్తిగా తెలుగుగడ్డ

(శ్రీ పసలగోపాలరెడ్డి)

నిర్వివాద ప్రాంతంగా ఏర్పడిన నవ్యాంధ్రరాష్ట్ర నిర్మాణంలో చిత్తూరుజిల్లా పూర్తిగా విలీనమయి వున్నది. 1911 సంవత్సరంలో ఉత్తరార్కాడు—కడప జిల్లాలనుంచి విడదీయబడిన తాలూకాలతో పరిపాలనా సౌలభ్యానికిగాను చిత్తూరుజిల్లా తెలుగు తనమతో దూరాంతరపు బడియున్నది. అదిగాకుండా చిత్తూరుజిల్లా నిర్మాణమైనప్పటికాని, తదితర వ్యవహారాల సందర్భంలో కాని తమిళ ప్రజలు ఏవిధమైన అక్షేపణం కాని చేసియుండలేదు. ఇటీవల కొందరు రాష్ట్రీయులు, అరకొరవాదులు అయిన తమిళవాదులు మాత్రం కలహప్రియత్వాది దూరాలతో అందోళనను రేపుతూ వచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో చిత్తూరుజిల్లా విలీనం కావడం పరికొదని, చిత్తూరు జిల్లా వివాదప్రాంతం కనుక తమిళ రాష్ట్రంలో కలిపేలాని వాదించడం ప్రారంభించారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో, ఆంధ్రరాష్ట్ర నిధి జనరూపార్థవర సందర్భాలలో జరిగిన చర్చలు, వ్యవహార నిర్ణయాలు ముగ్ధనవారిని తిరిగి సమీక్షచేసి చూచినట్లయితే చిత్తూరు జిల్లాలోని భూభాగాలను పరిశీలన చదరాము (తమిళ) రాష్ట్రంలో చేర్చవలసి వంటూవున్న తమిళుల వాదానికి ఎటి ఆధారముకాని లేదని నిష్కర్షగా చెప్పవలసి యున్నది. ఇట్టి సందర్భంలో ఆంధ్ర—మదరాసు రాష్ట్రాల పరిహరుడుల సమ్యలను పరస్పర సుహృద్భావంతో పరిష్కరించుకోవడానికిగాను గత 1955 వ సం॥ నవంబరు నెల మొదటివారంలో మదరాసు—ఆంధ్ర ప్రభుత్వాలు చర్చలు జరిపినవి. ఆ చర్చలలో మదరాసు ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వంతో "మా ఇంటికి నీ ఏమి తెస్తావు? నీ ఇంటికి నన్ను ఏమి ఇస్తావు?" అనే ధోరణితో మాట్లాడుతూ చర్చ నీరుగారిపోయినట్లు తెలియవచ్చినది. ఆ తరువాత ఆంధ్ర ప్రభుత్వం మరొకసారి మదరాసు ప్రభుత్వానికి తెలియపరిచింది. ఇదిగా 1981 వ సంవత్సరపు జనాభా లెక్కలను 1951 వ సంవత్సరపు జనాభా లెక్కలను ముఖ్య తమిళజనాభాను అధికంగా చూపి తెలుగువారిని తగ్గించి చూపుటకు పద్ధతులు ప్రత్యేకశాస్త్రాలలో కోపదిస్తూవున్నవి. ఈ ఎనుదు తమిళులు ప్రకృతి శాస్త్రయాశాస్త్ర సిద్ధాంతాలకు దూరాలిపోయింగా ఉన్నవి.

ఇందుకు దృష్టాంతంగా తిరుత్తణి తాలూకా గ్రామాలు 1951 జనాభా లెక్కలలోని అపరిశీలనాలను, ఆస్థాయాలను ఈక్రింది చూపుచున్నాను.

గ్రామము	1931 జనాభా	తెలుగులు శాతం	1951 జనాభాను అనుసరించి	తమిళులు	తెలుగులు శాతం
1. కాశాపురం—	815	48%	1197	31.8%	
తెలుగులు	391		380		
తమిళులు	424		812		
ఇతరులు			5		
2. నేలంపేరి—	1241	67%	1682	36.1%	
తెలుగులు	588		580		
తమిళులు	658		1043		
3. చిత్తూరు—	1845	55%	1705	48 6%	
తెలుగులు	740		748		
తమిళులు	658		951		
4. కొరత్తూరు—	1945	55%	2818	48 %	
తెలుగులు	1070		1211		
తమిళులు	875		1203		
ఇతరులు			99		
5. పెద్దూరి—	1441	24%	2006	17 2%	
తెలుగులు	841		346		
తమిళులు	1080		1660.		
6. కృష్ణజనపురం	824	34%	394	28 4%	
తెలుగులు	110		112		
తమిళులు	314		282.		
7. చిన్న అత్తిమాంతేరి	58	52%	71	42.8%	
తెలుగులు	30		30		
తమిళులు	28		41.		
8. కన్నికాంభాపురం	248	52%	384	36 5%	
తెలుగులు	158		123		
తమిళులు	95		212.		
9 పన్నత్తూరు	384	42%	425	28 7%	
తెలుగులు	162		122		
తమిళులు	222		299		
10. శ్యాగాపురం—	181	55%	251	41 4%	
తెలుగులు	100		104		
తమిళులు	81		188		
11. పెద్ద కలకొటూరు—	715	33%	1130	17.7%	
తెలుగులు	286		198		
తమిళులు	479		922		
12. కళాంబాకం—	878	10%	728	1.8%	
తెలుగులు	87		13		
తమిళులు	786		715		

ఇటీవల ప్రచురితమైన తమిళుల జనాభా నివేదికమీద ఆధారపడి రాయబారాలు, ముఖ్యతర్కాలు, పంచదింపులు జరపుటవల్ల చిత్తూరుజిల్లాలోని పరిహరుడు ప్రజలకు ముఖ్యముగా తిరుత్తణి తాలూకా తెలుగువారికి తీరని అపకారం, అన్యాయము జరుగునటుల గోచరిస్తూవుంది. ఈ వ్యవహారాన్ని మరింతవల్ల అంధ్ర ప్రజలే ప్రభుత్వ మంత్రివర్గంవారు ముఖ్యముగ కార్యకర్తలు పరిహరించి తమకాలుకు కృషి చేసి చిత్తూరుమండల దక్షిణ అంధ్ర పరిహరుడు భూభాగాల రక్షణముకు కోపాడం కలిగినదాయని విన్నవిస్తున్నాము.

పూర్వాపర సందర్భాలను విచారించినట్లయితే అసలు ఈ పరిహరుడుతిగా బాలముద్యవర్తిత్వానికి ఆంధ్ర ప్రభుత్వం అంగీకరించియుండకూడదని మా అందరి అభిప్రాయం. శ్రీ శివజ్ఞాన గ్రామణి ప్రభృతుల పరిహరుడుతిగా బాలాన్ని రాష్ట్రవ్యాప్తంగా తమిళులందరు అంగీకరించి పూనుధూతిచూపుట లేదనుటకు ఆధారాలు ఎన్నియోకలవు అనుధిజజ్ఞులను తమిళ పెద్దలు, తమిళ కాంగ్రెసువాయకులు, తమిళ కాపవధ్యులు తమిళవాదుల అందోళనాన్ని నిరసించి మాట్లాడుతూ ఈ ఉద్యమ వ్యవహారకాండ అంతా రాగల ఎన్నికల తంతేనని ఉద్ఘాటించి విమర్శించియున్నారు.

చిత్తూరుజిల్లా ధూభాగాలు తిరుత్తణి దగ్గిరా ప్రాంతాలు తమిళ కెందాలని మదరాసు ప్రభుత్వం, తదితర తమిళ వాదులు చేస్తూవుండేవి వాదాన్ని ఖండిస్తూ అప్పటి ఆంధ్ర ప్రభుత్వ ముఖ్యులు శ్రీ ప్రకాశం పంతులు గారు 1956 వ సంవత్సరం ఏప్రిల్ నెలాఖరున అప్పటి ఢిల్లీ ప్రభుత్వ హోం శాఖామంత్రి జాకీరు హుసేన్ బాధితట్టూగారికి ఒక లేఖ వ్రాశారు ఆలేఖలో "ఆంధ్రతమిళ ప్రాంతాల నిర్ణయానికి 1949 వ సంవత్సరంలో భారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది తిరుత్తణి విషయం పరిశీలించి ఇవ్వడం, విడు చెయ్యడం అనేది మీకు విశేషం అవుతుంది. తమిళవాదు కాపవధ్యక్షు శ్రీ నిజలింగప్పగారు ఈ విషయాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వారు ఏకాలు ఒక విజ్ఞాపనికి పోవాలని ఇస్తూనే వున్నారు. ఇంతవ్యవహారం జరిగి ఇంతకాలం గడిచిపోయిన తరువాత ఉభయ రాష్ట్రాలలోను ముఖ్యులు సమస్యకు పరిష్కారం కావలసి, తిరుత్తణి విషయం పరిశీలించి ఇవ్వడానికి సంఘాన్ని నియమించాలని వారు అంటున్నారు. వారు కోరిన ఈ మార్పునకు మేము మా తీర్పు అధికారాన్ని తెలియజేస్తున్నాము కేవలం సలహా మాత్రమే మీకు మీ తమిళుల హక్కు ఏ పరిస్థితులు లేకా నిలబడకు ఇది వారికి తిరుత్తణి ఆ తరువాత కలిగిన ఆలోచన మాత్రమే. అక్కడి తమిళులు కొన్ని ఇబ్బందులు కలిగించి మరికొంతకుంటి తమిళులను అక్కడికి పిలిపించి మాత్రాన పరిహరుడు సంఘాన్ని నియమించాలని అడగ ప్రజల కారణంగా భారత ప్రభుత్వం సంతరించాడని అని కల్పితంగా అన్నారు.

భారతదేశంలో భాషలవారీ ప్రాంతీయ పరిహరుల మీద జిల్లా తాలూకా పరిహరుడులను ఏర్పరచుటలో నూటికి నొబ్బది శాతంలు జనాభా కలిగిన ప్రాంతాలనే పరిగణించాలని రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘమువారు చేసిన సూచనలను, తిరుత్తణిలోను, మదరాసులోను తమిళేతరులు పాలించిన అల్లరులవంటి వ్యక్తి పూజనాయకులైన ఉద్యమాల వంటివి ప్రతిగా పాలించక శాంతిమే తమ ధ్యేయముగా భావించియున్న తెలుగు జాతి సహనాన్ని అంధ్రప్రదేశ్ మంత్రి వర్గమువారు, అంధ్రప్రజా జాయకులు దయతో గుర్తించి పరిహరుడు సమస్యలను జాగ్రత్తగా పరిశీలించి న్యాయం జరిగేందుకు, చిత్తూరు మండల ప్రజల ఆంధ్రప్రజల సంస్కృతికి రక్షణం జరిగేందుకు దీక్షతో కృషి చేయాలని సంతులు జనాభా కలిగిన ప్రాంతాలనే పరిగణించాలని రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘమువారు చేసిన సూచనలను, తిరుత్తణిలోను, మదరాసులోను తమిళేతరులు పాలించిన అల్లరులవంటి వ్యక్తి పూజనాయకులైన ఉద్యమాల వంటివి ప్రతిగా పాలించక శాంతిమే తమ ధ్యేయముగా భావించియున్న తెలుగు జాతి సహనాన్ని ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గమువారు, ఆంధ్రప్రజా జాయకులు దయతో గుర్తించి పరిహరుడు సమస్యలను జాగ్రత్తగా పరిశీలించి న్యాయం జరిగేందుకు, చిత్తూరు మండల ప్రజల ఆంధ్రప్రజల సంస్కృతికి రక్షణం జరిగేందుకు దీక్షతో కృషి చేయాలని విన్నవిస్తున్నాము.

సంపాదక లేఖలు :

డెంకనికోట లక్క ఫ్యాక్టరీ మధుర జిల్లాకు తరలింపు?

ఆర్యా! కోయంబుతూరు తాలూకాలో డెంకనికోట ఒక ప్రధాన గ్రామము. ఇది పళని తాలూకాకు ముఖ్య గ్రామము. ఈ గ్రామమునకు దక్షిణమునుండి ప్రారంభించి తాలూకా పరిహద్దువరకు అంతయు అటవీ ప్రదేశమే. ఈ అడవులలో ప్రకృతిసిద్ధ గంధపు చెట్టులు, వెదురు మొదలగు మిశ్రమ ఉపయుక్తములైన వెక్కురకములను వృక్షజాతి గలదు. ఈ వృక్షములనుండి లభ్యమగు కలపను కాగితాన పుపయోగించిన జోడ్యములు, పెట్టెలు, పటములు దట్టములు, రూలుకర్రలు, దువ్వెనలు, మొదలగు వెక్కురకములను వస్తువులు చేయవచ్చును కుటీర పరిశ్రమలేర్పరచి ఈవిధమైనవి వస్తువులను తయారు చేయుటకు ప్రభుత్వము ప్రోత్సహించిన ఎంతో మంది నిరుద్యోగులకు జీవనోపాధి కలిగించుకొందురు. కాని ఈవిషయమును అధికారులు పరిశీలించినట్లగపడదు.

డెంకనికోట అడవులలో లభించు ముడిసరుకులలో లక్క చాలా ప్రధానమైంది. అటవీశాఖ ఒక్క చిన్న లక్క ఫ్యాక్టరీ స్థాపించి జరిపించు దున్నారు. వెక్కు విధములను వస్తువులను తయారించి అమ్ముదున్నారు. ఇదటలభించు లక్క చాలక తమిళనాడు ప్రభుత్వము తిరుప్రోత్సాహమిచ్చి అభివృద్ధి చేసుకుపలేయున్నది ప్రభుత్వపు ఆదరణ లభించి వారు కోయంబుతూరు జిల్లాలోని పళని తాలూకాలోని డెంకనికోటలో కూడ ఒక ఫ్యాక్టరీ స్థాపించి జరిపించు దున్నారు. వెక్కు విధములను వస్తువులను తయారించి అమ్ముదున్నారు. ఇదటలభించు లక్క చాలక తమిళనాడు ప్రభుత్వము తిరుప్రోత్సాహమిచ్చి అభివృద్ధి చేసుకుపలేయున్నది ప్రభుత్వపు ఆదరణ లభించి వారు కోయంబుతూరు జిల్లాలోని పళని తాలూకాలోని డెంకనికోటలో కూడ ఒక ఫ్యాక్టరీ స్థాపించి జరిపించు దున్నారు. ఆప్పటి నుంచి తాలూకా ఏకాలు ఒక విజ్ఞాపనికి పోవాలని ఇస్తూనే వున్నారు. ఇంతవ్యవహారం జరిగి ఇంతకాలం గడిచిపోయిన తరువాత ఉభయ రాష్ట్రాలలోను ముఖ్యులు సమస్యకు పరిష్కారం కావలసి, తిరుత్తణి విషయం పరిశీలించి ఇవ్వడానికి సంఘాన్ని నియమించాలని వారు అంటున్నారు. వారు కోరిన ఈ మార్పునకు మేము మా తీర్పు అధికారాన్ని తెలియజేస్తున్నాము కేవలం సలహా మాత్రమే మీకు మీ తమిళుల హక్కు ఏ పరిస్థితులు లేకా నిలబడకు ఇది వారికి తిరుత్తణి ఆ తరువాత కలిగిన ఆలోచన మాత్రమే. అక్కడి తమిళులు కొన్ని ఇబ్బందులు కలిగించి మరికొంతకుంటి తమిళులను అక్కడికి పిలిపించినంత మాత్రాన పరిహరుడు సంఘాన్ని నియమించాలని అడగ ప్రజల కారణంగా భారత ప్రభుత్వం సంతరించాడని అని కల్పితంగా అన్నారు.

ఇందుకు దృష్టాంతంగా తిరుత్తణి తాలూకా గ్రామములు జనాభా లెక్కలలోని అపరిశీలనాలను, ఆస్థాయాలను ఈక్రింది చూపుచున్నాము.

గ్రామము	1931 జనాభా	తెలుగులు శాతం	1951 జనాభాను అనుసరించి 1955 లో ప్రత్యేకంగా తయారించిన లెక్కల మేరకు జనాభా.	తెలుగులు శాతం
1. కాశాపురం—	815	48%	1197	31.8%
తెలుగులు	391		380	
తమిళులు	424		812	
ఇతరులు			5	
2. నేలంపేరి—	1241	67%	1682	36.1%
తెలుగులు	588		580	
తమిళులు	658		1043	
3. చిత్తూరు—	1845	55%	1705	48 6%
తెలుగులు	740		748	
తమిళులు	658		951	
4. కొరత్తూరు—	1945	55%	2818	48 %
తెలుగులు	1070		1211	
తమిళులు	875		1203	
ఇతరులు			99	
5. పెద్దూరి—	1441	24%	2006	17 2%
తెలుగులు	841		346	
తమిళులు	1080		1660.	
6. కృష్ణజనపురం	824	34%	394	28 4%
తెలుగులు	110		112	
తమిళులు	314		282.	
7. చిన్న అత్తిమాంతేరి	58	52%	71	42.8%
తెలుగులు	30		30	
తమిళులు	28		41.	
8. కన్నికాంభాపురం	248	52%	384	36 5%
తెలుగులు	158		123	
తమిళులు	95		212.	
9 పన్నత్తూరు	384	42%	425	28 7%
తెలుగులు	162		122	
తమిళులు	222		299	
10. శ్యాగాపురం—	181	55%	251	41 4%
తెలుగులు	100		104	
తమిళులు	81		188	
11. పెద్ద కలకొటూరు—	715	33%	1130	17.7%
తెలుగులు	286		198	
తమిళులు	479		922	
12. కళాంబాకం—	878	10%	728	1.8%
తెలుగులు	87		13	
తమిళులు	786		715	

పంతులు జనాభా కలిగిన ప్రాంతాలనే పరిగణించాలని రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘమువారు చేసిన సూచనలను, తిరుత్తణిలోను, మదరాసులోను తమిళేతరులు పాలించిన అల్లరులవంటి వ్యక్తి పూజనాయకులైన ఉద్యమాల వంటివి ప్రతిగా పాలించక శాంతిమే తమ ధ్యేయముగా భావించియున్న తెలుగు జాతి సహనాన్ని ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గమువారు, ఆంధ్రప్రజా జాయకులు దయతో గుర్తించి పరిహరుడు సమస్యలను జాగ్రత్తగా పరిశీలించి న్యాయం జరిగేందుకు, చిత్తూరు మండల ప్రజల ఆంధ్రప్రజల సంస్కృతికి రక్షణం జరిగేందుకు దీక్షతో కృషి చేయాలని విన్నవిస్తున్నాము.

కొర్రాపర సందర్భాలను విచారించి మనవి చేస్తున్నాము.

చేనేత పారిశ్రామికుల సమస్యలు

ఆర్యా, పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ తమిళ 18 వ ఢిల్లీలో జరిగిన ఎగుమతుల పరిషత్సంఘం సమావేశంలో మాట్లాడుతూ "సహకార సంఘాలలో చేరవప్పుడు చేతివారి పట్ల తా పెంతిమాత్రం శ్రద్ధ చూపనివి నిర్మాణాలాటంగా" కలిపిచ్చినట్లు దినపత్రికలలో చెలువడింది.

సహకార విధానం మనదేశంలో అమలులోకి రాకపూర్వమంటే మనము పీవర్సు చేసిన పరిశ్రమలో ప్రధాన పాత్రవహించి పరిశ్రమ అభివృద్ధికై పాటుపడుతూ వచ్చారు. ప్రభుత్వం పెన్సు నిధులుంచి చేసిన సహకార సంఘాలకు అనేక సౌకర్యములు కలిగించినా నేటి వరకు సహకార విధానంలో 30 మగ్గాలు మాత్రమే పనిచేస్తున్నవి. మగత 80 మగ్గాలలో యెక్కువభాగం మూసుకు పీవర్సబ్బతే పనిచేస్తున్నవన్న విషయం లోకవిదితమే. పై అంశాలను పరిశీలించితే పారిశ్రామికులను సహకార విధానము ఆకర్షించడంలేదని తెలుస్తుంది. మూసుకు పీవర్సుపద్ధ పనిచేసే పారిశ్రామికులకే పడుపాయాలు ఎక్కువని నిరికరువుతుంది. చేనేతపరిశ్రమలో సహకార విధానము జయప్రదం కావడంలేదు. ఆంధ్రదేశములోని మెత్తం సహకార సంఘాలలో సగంమాత్రమే పని చేస్తున్నవి. పని చేయని సంఘాలలోని పారిశ్రామికులకు కూడా మూసుకు పీవర్సు పని చెప్పుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం సహకారసంస్థల అమ్ముకంచేసే చేనేత వస్త్రాలపై "మదరాసు ఇస్టు" నుండుటవల్ల మూసుకు పీవరు తయారుచేసే వస్త్రాలను అమ్ముకోడంలో సహకార సంఘాల పోటీవల్ల గిట్టుబాటు ధరలు రాక నష్టానికి కూడా అమ్ముకలకే వస్తున్నది. ఇట్టి పరిస్థితులలో కూడా మూసుకు పీవర్సు తమ పద్ధ పనిచేసే పారిశ్రామికులకే వెంట పని చూపుతూ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడుతూ వచ్చారు. ప్రభుత్వం సహకార సంస్థలకు అనేక పదుప

బుద్ధబోధల అనుష్ఠానం

సత్యాన్వేషకులకు నూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవం 25: "బాధ్యతగల్గిన సత్యాన్వేషకులకూ సత్యాన్ని గానీ మన నిత్య జీవితంలో అనుసరించటం ద్వారా విస్పష్టంచేసే అవకాశం ఉన్నది. కాదనుకోలేం అన్నిటికంటె బాగు పచ్చిన అంశం యిదొక్కటే" అని బర్మా నవకటి ప్రధాని శ్రీ నూ, బర్మా రాష్ట్ర సమితి విద్యా, సైద్ధాంతిక పంచ సమూ వేళంలో చెప్పారు.

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ లోక్ సభ సభాపతి శ్రీ మావలంకర్ ప్రభృతులు యీ సమావేశానికి హాజరయినారు.

"బౌద్ధం అంటే ఏమిటి? అనే అంశంపై ప్రసంగిస్తూ శ్రీ నూ యింకా యీవిధంగా చెప్పారు.

"పరిణయిన దృక్పథాన్ని అలవరచుకోవటం చాలా ముఖ్యం. దీన్నే సమ్యగ్దర్శనం అని కూడా అనవచ్చును. ఇది కేవలం బుద్ధి విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో పూజించటంవల్ల సిద్ధించేది కాదు. బుద్ధి నిర్దేశమైన పంథానుకు, ధ, తప్పక అనుసరించినప్పుడే యీవిశిష్ట దృక్పథం సాధ్యంఅవుతుంది.

"ఫలితాన్ని త్రికరణ శుద్ధిగా కాంక్షించే వారికి యీమార్గాన పరణం ఎంతమాత్రం కష్టం కాదు. మేధావంతులు కూడా దీనికి అవసరంలేదు. పైగా మేధావులు యీ ధర్మాలను శుద్ధంగా అనుసరించలేరని నా అభిప్రాయం. తమ బుద్ధి ప్రాధిపత్యం మూలంగా స్వంత సిద్ధాంతాలతో ఒక్కొక్కప్పుడు వీరు తప్పు తడుగులు వేయటం కూడా తటస్థిస్తుంది. కాబట్టి నిలకడగల యీ దృక్పథం అలవడటానికి బాహ్యమూ మూలపురుషుడు వంటి యీలాంటి బుద్ధిమంతులకు దీర్ఘకాలం పట్టే అవకాశం ఉన్నది.

"ఈ సూత్రాలను ఆత్మశుద్ధితో పత్రికమంగా అనుసరించటంతో పాటు ఆహింసాహింసకతో కృషి చేయటం అవసరం.

"మనిషిని తన లక్ష్యంపై నుల్లించి యీ ఆశయాన్ని నిరంతరంగా జాగరితం చేసి నప్పుడే మానవుడు సిద్ధుడు కాగలడు.

"మనిషిని మన్నం చేసేందుకు వివిధ లక్ష్యాలు ఉన్నాయి. ప్రతివ్యక్తి తన పట్ల పచ్చిన ఆశయాన్ని గ్రహించి సాధన చేయాలి."

పిమ్మట ఉనూ, బర్మా ప్రభుత్వం తరఫున ఒక బుద్ధ విగ్రహాన్ని, పార్లిమెంటులో ఉన్న త్రిపిటకాలను బహూకరించారు.

ఈ సమావేశానికి రాష్ట్రపతి అధ్యక్షత వహించారు. ఒక్క సమ్మేళన రచనా మాత్రమే మానవ జీవితంలో పరిణామం తీసుకురాగలదనీ, బుద్ధుని ఉపదేశాలను శ్రీ నూ పరిశ్రమైన థోరణిలో స్పష్టంగా వివరీకరించారని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు.

శ్రీ నూ, బౌద్ధాన్ని తు. డ. తప్పక అనుసరిస్తున్న కర్మయోగి అని డాక్టర్ రాధాకృష్ణన్ అభివర్ణించారు.

ఇటీవల బౌద్ధమతాన్ని స్వీకరించిన శ్రీ అంబేద్కర్ కూడా యీ సమావేశంలో ప్రసంగించారు.

చెరుకు రైతులకు అన్యాయం

తుంపాల ప్రాంత ఉత్పత్తిదారుల వినతి

తుంపాల, నవంబరు 21: ఈప్రాంతంలోని చెరుకు ఉత్పత్తిదారులు యీనెల 16 వ శ్రీ కె. గోవిందరావు అధ్యక్షతన సమావేశమై చెరుకు సరఫరాను క్రమబద్ధం చేయడానికి వెంకటసుబ్బారెడ్డి సంఘం సమర్పించిన నివేదికను ప్రభుత్వం ఆమోదించి తగు విధంగా శాసనం మార్పుచేయాలని కోరతూ తీర్మానించారు. అయితే ఫ్యాక్టరీలకు చెరుకు కేటాయింపు విషయంలో పాతపద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రవాణాకు అభివృద్ధి చేయాలనీ, పంపుపెట్లు సరఫరా చేయాలనీ, చెరుకుకోత విషయంలో ఇబ్బందులు నివారించేందుకు ఉత్పత్తిదారులు, ఫ్యాక్టరీల ప్రభుత్వ ప్రతినిధులతో ఒక సంఘాన్ని ఏర్పరచి వెంకట కోతకు అనుమతులిచ్చే విషయం ఆ సంఘం అజమాయిషీ చేసేట్టు చూడాలనీ కోరారు.

సమావేశంలో శ్రీయుతులు వెంట కోట వెంకటరమణ, కె గోవిందరావు, ప్రసంగిస్తూ చెరుకు రైతుల అవస్థలు తెలియజేశారు.

కొల్లేరుపాయలఁకలలో సారాబట్టీలు

తాడేపల్లిగూడెం, నవం బరు 25: గణపవరం పోలీసుస్టేషన్ పరిధిలోని పెదకాపు శ్రీ టి. అప్పారావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీ కె గోపాలసింగ్, వారి సిబ్బందితో కలిసి నిన్న ఉదయం కొలేగ పాయలంకలలో సారాకాస్తున్న 4 బట్టీలు, 280 గాలన్ల ఊట, రెండు బిందెల సారా స్వాధీనపరచుకుని నిందితులను అరెస్టుచేశారు. (స్వ. వి.)

ఉద్యోగి నియామకాలు

హైదరాబాదు, నవంబరు 24 చిత్తూరుజిల్లా శాశ్వతిక పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం ఎల్ థామస్, హైదరాబాదు జిల్లా పోలీసు డిప్యూటీ కమిషనర్ గానూ పెరవు మీద ఉన్న శ్రీ టి. వి. రాజేశ్వర్ స్థానంలో శాశ్వతికంగా నియమితులయ్యారు.

హైదరాబాదు రహస్య పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ పి గోపాలరెడ్డి చిత్తూరుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా శాశ్వతికంగా నియమితులయ్యారు.

హైదరాబాదుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. అర్. మూర్తి హోత్రా సెలవుమీద ఉన్న శ్రీ వి. ఖాదర్ అలీఖాన్ స్థానంలో నగర పోలీసు డిప్యూటీ కమిషనర్ గా నియమితులయ్యారు.

నల్లగొండజిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న శ్రీ అబుస్ సలాంఖాన్ హైదరాబాదు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా (శ్రీ మూర్తి హోత్రా స్థానంలో) నియమితులయ్యారు.

విజయవాడ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వి. శ్రీనివాసులు కాయుడు నల్లగొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా (శ్రీ అబుస్ సలాం స్థానంలో) శాశ్వతికంగా నియమితులయ్యారు.

కర్నూలుజిల్లా శాశ్వతిక సూపరింటెండెంట్ (పట్టణ) శ్రీ వి. వెంకటేశ్వరరావు హైదరాబాదు పోలీసు ప్రధాన కార్యాలయ డిప్యూటీ కమిషనర్ గా శాశ్వతికంగా నియమితులయ్యారు.

అంబర్ పేట అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. టి. వరదాచారి, కర్నూలుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా (పట్టణ) శాశ్వతికంగా నియమితులయ్యారు.

హైదరాబాదు రహస్య పోలీసు అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. జి కృష్ణమూర్తి శ్రీ సఫ్దర్ హుసేన్ స్థానంలో అదిలాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా శాశ్వతికంగా నియమితులయ్యారు.

అదిలాబాదు శాశ్వతిక జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సఫ్దర్ హుసేన్ మెదక్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా (శ్రీ ప్రహ్లాద్ సింగ్ స్థానంలో) శాశ్వతికంగా నియమితులయ్యారు.

శ్రీ ప్రహ్లాద్ సింగ్ పోలీసు డిప్యూటీ ఇన్ స్పెక్టరు జనరల్ గా ఉద్యోగాభివృద్ధి పొందారు.

ఆదిమానవుని రాతిపనిముట్లు

ఉత్తర తాయ్‌లాండులో దొరికాయి

బాంకాక్, నవంబరు 25: మానవుడు తయారు చేసిన తొలి రాతిపనిముట్లను అమెరికా పురాతత్వశాస్త్రజ్ఞుడు శ్రీ కార్ల్ హైడెర్ ఉత్తర తాయ్‌లాండు కనుగొన్నట్లు వెల్లడి అయింది.

ఇవి సుమారు 10 లక్షల సంవత్సరాలనాటివని వీరు అభిప్రాయపడుతున్నారు.

రాజమండ్రి పొగాకు వర్తకుల హర్తాళ్

పన్ను విధింపుకు నిరసన

రాజమండ్రి, నవంబరు 24: రాజమండ్రి పొగాకు వర్తకులు (టోకు వ్యాపారులు, కమీషన్ వర్తకులు, చుట్టల దుకాణాలు) మొన్న 22 తేదీన రాజమండ్రిలో సంపూర్ణ హర్తాళ్ చేశారు. పాయంత్రము శ్రీ తిరుపతి రాయ కాంగ్రెసు భవనములో, శ్రీ పైలవరపు వెంకటశాస్త్రి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు పల్లంరెడ్డి రావు, దూడి వీరాస్వామిరెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి, శ్రీరామమూర్తి గారలు పొగాకుపై అమ్మకం పన్ను విధింపుట అధర్మమని తమ ఉపన్యాసాలలో చెప్పారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ పొగాకు వర్తకులు రాష్ట్రసభ జరిపి, ఈ పన్ను విధింపులకు సామాన్య ప్రజలకు కలిగే కష్టము. వ్యాపారానికి సంబంధించే యిక్కటూ ప్రభుత్వానికి ఒక రాయబారముద్వారా నివేదించాలని సలహా యిచ్చారు.

ఆపలే పన్నుల భారము ప్రజాసామాన్యము భరించలేనంత హెచ్చుగావున్నమన దేశంలో, పొగాకులకు కనపరమైన పొగాకుపై యీలా పన్ను విధింపుట మరింతగా ప్రజను బాధించుచేయని ప్రభుత్వానికి తెల్పుతూ యీ సందర్భంలో శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి, శ్రీ దూడి వీరాస్వామిరెడ్డి, శ్రీ పల్లంకేత శిబ్బాయి, శ్రీ పల్లంరెడ్డి రావు, శ్రీ దాట వరసింహరాజు గారు రాయబారవర్గముగా పంపుటకు తీర్మానించారు. (స్వ. వి)

విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు

మద్రాసు, నవంబర్ 26: ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ బి. ఆర్. పాపయ్యంగారు యీ ఉదయం విమానంలో హైదరాబాదు వెళ్లారు.

ఉన్న బియ్యాన్ని ఉప్పుడు చేస్తే

తాడేపల్లిగూడెంలో ధరల వృద్ధి

తాడేపల్లిగూడెం, నవంబర్ 25: తాడేపల్లిగూడెంలో అక్కుర్లు బియ్యం (164 పౌన్లు) రూ 42-12-0 అమ్ముతున్నారు. (కుంచం రూ 2-6-0) ధరలు నానాటికి విపరీతంగా పెరిగిపోతున్నాయి చౌక అంగళ్లు లేవు. రాజకీయ పక్షాల ఆందోళన కూడా కనపడ్డం లేదు ఇక్కడ సుమారు 75 మంది అక్కుర్లు, కృష్ణకాటు కలు ఎక్కువ మంది తింటారు. ఉప్పుడు బియ్యంగా వీటిని మార్చుతున్నందువల్ల ధర పెరిగిపోయిందని తెలుస్తున్నది. ఉప్పుడు బియ్యం తయారు చేసే నిమిత్తం అక్కుర్లు పొలాల నుంచి రాగానే బస్తా రూ 24 కు కొనేస్తున్నారు. వాత అక్కుర్లు ధర 28-8-0 నుంచి 29-0-0 దాకా ఉన్నది ఇవి ఇక్కడి వారు ఇటీవల ఎరగని ధరలు.

(స్వ వి.)

జెక్ విమానప్రమాదం లో 23 మంది మృతి

10 మంది చైనా కళాకారులు సహా

జూరిచ్, నవంబరు 25: ఒక చెకోస్లొవేకియా విమానం, గత రాత్రి యిక్కడ మునిగిపోయిన ఘటనలో 28 మంది మరణించారు వీరిలో, ముప్పదిన్నలుగురు సిబ్బంది 10 మంది చైనా కళాకారులుగూడా ఉన్నారు. వీరు లాటిన్ అమెరికా పర్యటన ముగించుకొని మాతృదేశానికి తిరిగివస్తూ యీ ప్రమాదానికి గురి అయినారు

ఈ ఇల్యూషిన్ విమానాన్ని పోలియట్ పైలటులకు సంస్థ నిర్మించింది.

ఇది అప్పుడే జూరిచ్ నుంచి బ్రాగ్‌కు బయలుదేరి స్విట్జర్లాండ్, జర్మనీ సరిహద్దును చేరుకోగానే నేలను గుద్దుకొని పోలిపోయిందని తెలుస్తున్నది.

పుదాసు హైకోర్టు సంఘ వార్షికోత్సవం

వ్యాయామ క్రీడలలో ఆటలలో పోటీలు

మద్రాసు, నవంబరు 25: మద్రాసు హైకోర్టుసంఘం వార్షిక దినోత్సవం నిన్న హైకోర్టు ఆవరణలో జరిగింది. ఈ సందర్భంలో వ్యాయామక్రీడలు జరిగినాయి. ఉలుపురు ఉద్యోగులు, న్యాయవాదులు యువకులు తక్కువ సిబ్బంది అనే కారణమ్మీద కూడా పోటీలలో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఉద్యోగుల పిల్లలకు కూడా కొన్ని క్రీడలు జరిగాయి.

పోటీలన్నీ ముగిసిన తరువాత రిజిస్ట్రారు శ్రీ యస్. వే గజేంద్రం నాయుడు అధ్యక్షతన సభ పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. శ్రీ గజేంద్రంనాయుడు పోటీలలో విజేతలను యితరులను అభినందించి బహుమతులు పంచిపెట్టారు.

ఈ క్రింది పోటీలలో విజేతలు విజయంపొందారు.

పందెగాళ్ల పరుగు: (1) శ్రీ ఆర్ పద్మనాభన్ (2) ఇ వి రంగాచారి (3) టి.డి. రామచంద్రన్, గోకులంచి పందెం (1) టి డి. కృష్ణస్వామి (2) నుల్లిక్ రహీవుద్దీన్ (3) కె. ఆర్. పద్మనాభన్; పోలీసుల గోకులంచి పందెం (1) తులశాపం (2) మహిమదాస్ (3) డి. రాజగోపాల్; మూడుకాళ్ల పందెం (1) యస్. కృష్ణస్వామి, యస్. పార్థసారథి (2) యస్. సుబ్బరాయన్, లక్ష్మీనారాయణన్ (3) కె.దీనదయాళు; వైద్యనాథన్ బాలికల పందెం (1) ఇందిరాణి (2) పరోజ (3) ఆశోకం; బాలురపందెం పెద్దవారు (1) త్యాగరాజన్ (2) సిబాసీయుని (3) హామ్యాల్ (చిన్నవారు) (1) వైద్యనాథన్ (2) నాగరాజన్ (3) సాయి నాథ్; రిలేపందెం (1) సి ఆర్. రాజగోపాల్ (2) పుణుమాలిం (3) రఘవాచారి సైకిల్ తిప్పగా నడిపేపందెం (1) పంగోబరావు (2) దేశాన్ (3) ఆర్ జయరామ్ (తాడు లాగడం తిరుపేంగడం బృందం బంట్రోతులకు పరుగు పందెము 35 యేండ్లకు తక్కువవారు (1) యస్. జేవిడ్ (2) కె అంతోని (3) ఆంబ్రోస్ 35 యేండ్ల పైబడ్డవారు అబ్దుల్ ఖాదర్ (2) మూధవన్ (3) జయరామన్.

పేపరాటలో వాసస్వరబృందం, జడ్జి ఛాంబర్, పోలీసు జి ఇన్ స్పెక్టరు కానిస్టేబిల్ పేపధారులు మెప్పుపొందారు.

సూయజ్ సమస్య

(1 వ పేజీ 8 కాలం తరువాయి)

బిటన్ ఫ్రాన్సు ఉద్యోగులతో బర్న్స్ సంప్రదింపులు

పయిడ్ రేవు, నవంబరు 25: బ్రిటన్, ఫ్రెంచి ఉన్నత సైనికోద్యోగులతో సమితి సైన్యాధికారి శ్రీ బర్న్స్ సంప్రదింపులు జరిపారు. ఆ జోనల్ సైన్యాలు పైదొలగే విషయాన్ని, ఆక్రమించే ప్రాంతాలను సమితి సైన్యం ఆక్రమించే విధానాన్ని గురించి చర్చించారు.

పశ్చిమాసియా, ఈజిప్టులలోని బ్రిటన్ ఫ్రాన్సుల సైనికోద్యోగులు శ్రీ బర్న్స్‌కు వ్యాగతం ఇచ్చారు ఈప్రాంతాలను వదలివేయడానికి ఎంతో వ్యవధి కావాలనే విషయంపై వారి అభిప్రాయాలను శ్రీ బర్న్స్ తెలిసికొని, సమితిదళం వచ్చి ఆక్రమించుకునే విషయాలను తెలుపుతారు. పయిడ్ రేవును సమితి దళానికి రేవు పటణంగా ఉండడానికి, అక్కడ సమితి దళాలను మోహరించడానికి శ్రీ బర్న్స్ ఏర్పాటు పూర్తిచేస్తున్నారని కైరోలోని సమితి సమాచార కేంద్రం తెలిపింది.

బ్రిటన్, ఫ్రాన్సు సైనికోద్యోగులతో శ్రీ బర్న్స్ మాటాడుతారని ముందట తెలియదు. నిరీక్షణ కార్యక్రమం ప్రకారం ఈయన స్థానిక ద్యోగులతో కలిసి కోరారు. ఈ ఉద్యోగులు సమావేశంలో పాల్గొన్న కొన్ని గంటల తరవాత కాని తుదివిషయం తెలియలేదు.

పయిడ్‌లో ఉన్న వాణ్వేదళ కార్యక్రమంపైనా, బుధవారంనాడు వచ్చే యుగోస్లావ్ దళ కార్యక్రమంపైనా బ్రిటన్, ఫ్రాన్సు ఉద్యోగులు మాటాడి ఉంటారని తెలుస్తోంది.

తూర్పు ప్రజలకూ, ఆంగ్లో ఫ్రెంచి సైన్యాలకు మధ్య ఘర్షణలను కాకుండా చూడడమే తమ బాధ్యత అని వాణ్వే సైన్యాధికారి తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందాలను పరిశీలించి వచ్చే సంఘర్షణలపై వ్యవహరించే బాధ్యత తమదేనని బ్రిటన్ ఉద్యోగి ప్రకటించాడు.

ఈ చర్చలు ముగించుకొని శ్రీ బర్న్స్ కైరోకు బయలుదేరారు. సంప్రదింపుల విషయమై మాట్లాడడానికి ఆయన విలేకరులను పిలిచారు. బయలుదేరే ముందు ఈయన వాణ్వే సైనికులు ఉన్న ప్రాంతానికి వెళ్లారు.

సమితి దళం తాత్కాలికం మాత్రమే

సమితి దళానికి సైనికోద్దేశాలు ఏమీ లేవని శ్రీ బర్న్స్ తెలిపారు. సమితి తీర్మానం ప్రకారం శాంతి భద్రతలను నెలకొల్పడానికి ఈ సైన్యాలు ఇక్కడ తాత్కాలికంగా మాత్రమే ఉంటాయనికూడా ఆయన స్పష్టం చేశారు.

శ్రీ బర్న్స్‌తో జరిపిన సంప్రదింపులలో బ్రిటన్ సైనికుల ఉపసంహరణ విషయం చర్చించ లేదని బ్రిటిష్ ఉద్యోగి జనరల్ స్టాన్‌ఫిల్ తెలిపారు. పయిడ్ రేవులో సమితి దళాలు, యుగోస్లావ్ దళం రాకను, సమితి దళానికి కావలసిన పరికరాలను, పరిస్థితులకు పయిడ్ రేవును ఉపయోగించడాన్ని గురించి సంప్రదింపులు జరిగాయని ఆయన తెలిపారు. సైనిక ఉపసంహరణకు నిర్దిష్ట తేదీకాని, కార్యక్రమంగాని లేదనికూడా అన్నారు. సమావేశంలో సైనిక విషయాలను గురించి మాత్రమే మాట్లాడారనీ, రాజకీయ సమస్యల ప్రస్తావనలేదనీ ఆయన అన్నారు. సమితి దళంలో సభ్యులను చేర్చుకోవడే విషయంకూడా ప్రస్తావనకు రాలేదు పయిడ్ రేవును ఉపయోగించుకోవడానికి సమితికి ఎలాంటి ఆర్థ్యంతరంలేదని ఆయన తెలిపాడు.

హామర్‌షెల్డ్‌కు నివేదిక

పయిడ్ రేవునుండి కైరోకు తిరిగి వచ్చిన అనంతరం తన సంప్రదింపుల ఫలితాలనుగురించి ఒక నివేదిక తయారు చేశారు. దీనిని శ్రీ హామర్ షెల్డ్‌కు పంపిస్తారు

కెనడా సేనలు

సమితిదళంలో చేరడానికి కెనడా సైనిక ఉద్యోగులు, సైనికులు 142మంది కెప్టెన్ నుండి బయలు దేరారు వీరితో ఇప్పటికి సమితి దళ సంఖ్య 1250 కాగలదు. వీరు స్విస్ విమానంలో వెళ్లారు.

మాల్టానుండి బ్రిటన్ నౌకప్రయాణం

మాల్టారేవునుండి ఒక బ్రిటిష్ నౌక ఎక్కడికో బయలు దేరింది. ఈజిప్టునుండి బ్రిటిష్, ఫ్రెంచి ప్రజల బహిష్కరణను నౌకగ్ అనులలో పెడితే వీరి రక్షణకు గాను ఈ ఓడను తూర్పు మధ్యధరా సముద్రతీరానికి పంపించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఉద్యోగులు ఏమీ వ్యాఖ్యానించలేదు. మాల్టానుండి బ్రిటిష్ కమాండరు పర్గ్రెగ్రాంథమ్ విమానంలో బయలుదేరారు. వీరు ఎక్కడకు వెళ్లింది చెప్పడానికి వీలులేదని నౌకాదళ ఉద్యోగులు అన్నారు.

బహిష్కరణ ఉత్తర్వు సవరణ

వారం, పదిరోజులలో ఈజిప్టును వదలిపోవాలని బ్రిటిష్, ఫ్రెంచి ప్రజలకు చేసిన ఉత్తర్వును ఈజిప్టు సవరించిందని ఫ్రెంచి వార్తాసంస్థ తెలుపుతోంది. దేశాన్ని వదలిపోవడమో, ఖైదులో ఉండడమో తేల్చుకోవడానికి ఈజిప్టు ప్రభుత్వం వీరికి అవకాశం ఇచ్చిందట. మొదట బ్రిటిష్, ఫ్రెంచి ప్రజలందరినీ ఖైదులో ఉంచాలని ఈజిప్టు భావించిందట. కాని ఈదేశాల తరఫున ఈజిప్టులో వ్యవహరిస్తున్న స్విస్ రాయబారి ఇంగుకు పరిస్థితి తెలియజేశారట.

జోర్డాన్‌లోని బ్రిటిష్ ఉద్యోగుల రాజీనామా

జోర్డాన్ ప్రభుత్వ ఆధిపత్యంలో పనిచేస్తున్న బ్రిటిష్ ఉద్యోగులంతా తమ పదవులకు రాజీనామా ఇచ్చారని కైరో రేడియో ప్రకటించింది.

సలహాదారుల నియామకం

సూయజ్ కాలువ మరమ్మతులకు సంబంధించిన కార్యక్రమంపై సలహా యీయడానికి శ్రీ హామర్ షెల్డ్ ముగురు నిపుణులను సలహాదారులుగా నియమించారు ప్రసంద బ్యాంకు అభివృద్ధి కార్యక్రమాల సలహాదారు ఇదివరలో పెనామా కాలువను నిర్వహించిన ఇంజనీరు జనరల్ ఆర్. ఎ. హీలర్ కాలువ మరమ్మతులపై సలహాఇస్తారు. ఇతర సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఒక న్యూయార్క్ బ్యాంకు డైరెక్టర్ అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ కెమార్ కొయ్ సలహా ఇస్తారు. కార్యాలయానికి సంబంధించిన వ్యవహారాలను ఆలీఫేడి జార్ కొజిక్ చూస్తారు ఈయన సమితి కార్యాలయంలో ఒక ఉపకార్యదర్శిగా ఉన్నారు. కాలువ మరమ్మతుల విషయంలో ఎంతమాత్రం ఆలస్యం జరగదని హామర్ షెల్డు చెప్పారు.

శ్రీ హేలర్‌తో హామర్ షెల్డు సంప్రదింపులు జరిపారు.

ఎనిమిది వేల టన్నుల బరువుగల ఓడలు వెళ్ళడానికి వీలుగా 160 అడుగుల వెడల్పు, 25 అడుగులలోతువరకూ కాలువను తమ స్వాధీనం కాగానే చేసినట్లు బ్రిటన్ నౌకాదళ ఉద్యోగి తెలిపాడు.

తీర్మానం అమలుపై సమితి పరిశీలన

శనివారంనాడు సమితి ఆమోదించిన తీర్మానాలను బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్‌లు ఎంతవరకూ అమలులో పెట్టాయి, పోయిన వారంనాడు జరిగిన సమితి సమావేశంలో పరిశీలిస్తారు. తీర్మానం ఆమోదించి ఇప్పటికి 86 గంటలు కావస్తుంది. వెంటనే తమ సైన్యాలను తొలగించాలని బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్‌లకు సమితి చేసిన హెచ్చరికను అమలుపెట్టడానికి ఈ వ్యవధి చాలు. ఐతే ఈ వ్యవధిలో ఈ దేశాలప్రభుత్వం ఎలాఉన్నది పరిశీలించి, ముందు కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు. తీర్మానంలో ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు మొదట ఉపయోగించిన తీవ్రభాషను కొంతవరకూ తగ్గించాయి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ దేశాలను అభినందించినా, రెండవసారు సమితి తీర్మానించింది. ఈతీర్మానాన్ని కూడా ఖాతరు చేయకుండా, దురాక్రమణదారులు తమ సైన్యాలను ఈజిప్టు భూభాగం నుంచి కదపకపోతే ఈదేశాలపై ఆర్థిక ఆంక్షలను ప్రయోగించాలని ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు సమితిలో ప్రతిపాదించాలని భావిస్తున్నాయి. ఈ విధానాన్ని అవలంబించినందుకు ఈ దేశాలను పరిత్యజించకూడదని అనలేదు. ఎందుచేతనంటే సమితి తీర్మానాలను బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్‌లు లెక్కచేయలేదన్నది స్పష్టంకాలేదు.

ఈపరిస్థితులలో అమెరికాకు కూడా ఈ ప్రతిపాదనను సమర్థించడం తప్ప గత్యంతరం లేదు.

తెలివి తక్కువ పనివల్ల బ్రిటన్‌కు రెండు నష్టాలు

కార్లిల్ (ఇంగ్లండ్), నవం 25: ఈజిప్టుపై దండయాత్రకు తెలివి తక్కువగా పూనుకోవడంవల్ల బ్రిటన్‌కు రెండు నష్టాలు కలిగాయని కార్మికపక్ష నాయకుడు శ్రీ గైట్ స్కెల్ అన్నారు. కాలువను మూసివేసి నందువల్ల ఆర్థికంగా బ్రిటన్ దెబ్బతిన్నదనీ, అరబ్ రాజ్యాల నుండి వచ్చే మూడు పరఫరా గొట్టాలను ధ్వంసం చేశారనీ, పశ్చిమాసియా ప్రాంతంలో రష్యా ప్రభావం అధికం కాబోతోందనీ ఆయన అన్నారు.

ఈజిప్టు భూభాగంనుండి బ్రిటన్ సైన్యాలు పైదొలగాలని పట్టుచేస్తూ ఆయన ఇలా అన్నారు: "కాలువ ప్రాంతంలో సమితి సైన్యాలు సమర్థంగా పని చేస్తున్నాయని బ్రిటిష్ ప్రభుత్వానికి నమ్మకం కుదిరేవరకూ అక్కడ మన సైన్యాలు ఉండాలని ప్రభుత్వం అంటోంది. ఇలా నిర్ణయించడానికి మనకు ఉన్న హక్కు ఏమిటి? సమితి దళం ఎంత ఉండాలో, అది చేపట్టవలసిన విషయాలు సమితికి సంబంధించినవే కాని బ్రిటిషు ప్రభుత్వానికి ఏమీ ప్రమేయంలేదు సైన్యాలను ఉపయోగిస్తామనే తీర్మానంలో ఈ విధానాన్ని అవలంబించి నందుకు ఈ దేశాలను పరిత్యజించకూడదు. వీరు ఎక్కడకు వెళ్లిందీ చెప్పడానికి వీలులేదని నౌకాదళ ఉద్యోగులు అన్నారు.

బహిష్కరణ ఉత్తర్వు సవరణ

వారం, పదిరోజులలో ఈజిప్టును వదలిపోవాలని బ్రిటిష్, ఫ్రెంచి ప్రజలకు చేసిన ఉత్తర్వును ఈజిప్టు సవరించిందని ఫ్రెంచి వార్తాసంస్థ తెలుపుతోంది దేశాన్ని వదలిపోవడమో, ఖైదులో ఉండడమో తేల్చుకోవడానికి ఈజిప్టు ప్రభుత్వం వీరికి అవకాశం ఇచ్చిందట. మొదట బ్రిటిష్, ఫ్రెంచి ప్రజలందరినీ ఖైదులో ఉంచాలని ఈజిప్టు భావించిందట. కాని ఈదేశాల రాజ్యాలకు పంపి వేస్తాయి. తిగాదాలకు దూరంగా ఉన్న అగ్రరాజ్యం అమెరికా ఒక్కటే. అరబ్ సమస్యపరిష్కారంలోను పశ్చిమాసియా విభజనాన్ని యూపాందించుకోవడంలోను భారతి, అమెరికాలు వంటి దేశాల సహాయం పొందడం మంచిది."

బ్రిటన్‌ను అమెరికా బయపెట్టిందట

సుయజ్ కాలువ సమస్యలోని దళంతోను ఆర్థిక ఆంక్షలతోను బ్రిటన్‌ను అమెరికా భయపెట్టిందని కన్సర్వేటివ్ పక్ష నాయకుడు శ్రీ జాలియన్ అమెరీ అన్నాడు సూయజ్ నుంచి బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణకు కారణమేమ అమెరికాను తాయన దుయ్యబట్టారు బ్రిటిష్ పట్ల అమెరికా ఎంతో మొరటుగా ప్రవర్తిస్తూ మన సైన్యాలను ఉపసంహరించమని ఒత్తిడిని చేస్తోందనీ, దీనికి సమాధానంగా ఇంత మొరటుగానూ ఉపసంహరించేది లేదని చెప్పాలనీ తాయన అన్నాడు.

గాజా పరిశీలనకు ఇద్దరి నియామకం

న్యూయార్క్, నవంబరు 25 ఇజ్రాయిల్ ఆక్రమణలో ఉన్న గాజా ప్రాంతంలోని పరిస్థితి పరిశీలించి, నివేదిక సమర్పించవలసిందిసమితిదళంలోని ఇద్దరు ఉద్యోగులను శ్రీ హామర్ షెల్డ్ ఆదేశించారు. సమితి కార్యనిర్వాహక ప్రతినిధుల పరిశీలనకు అధ్యక్షతరం లేదని ఇజ్రాయిల్ చెప్పిన విషయం పాఠకులు విదితమే.

తోర్డాన్ సరిహద్దులోని ఇరవైమైళ్ల దూరంలో ఇజ్రాయిల్ సైన్యాలు ఒక అరబ్ సైనికుని కాల్చివేశారని ఇజ్రాయిల్ సైనికోద్యోగి ప్రకటించారు ఈతనివిషయ ఈజిప్టుకు సంబంధించిన కాన్ని కొనితాలు, ఇజ్రాయిల్ పై ఒక ఒక నివేదిక దొరికాయట.

గాజాలో సైనికపాలన

తెల్‌అవీవ్, నవంబరు 25: గాజా ప్రాంతంలో సైనిక పరిపాలనను సెలకొల్పాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం నిర్ణయించింది.

బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ సైన్యాలను తక్షణమే పైదొలగమని సమితి చేసిన తీర్మానం తరువాత పరిస్థితిని ఇజ్రాయిల్ ప్రభుత్వం పరిశీలించిందట.

గాజాప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో సైనికాధికారులు తీసికొన్న చర్యలను ప్రధాన, రక్షణ మంత్రులు మంత్రివర్గ సభ్యులకు తెలిపారట. ఈ చర్యలు సన్నిహిత మంత్రివర్గం ఆమోదించింది. గాజా, ఇతర పరిసర ప్రదేశాలలో పురపాలక సంఘాలను నెలకొల్పాలనీ, ఆహారాది సరఫరాలలో సమితి సేవలో సహకరించాలనీ, తీరంలో చేపలను పట్టడానికి అవకాశాలను కల్పించాలనీ, ఈప్రాంతములో రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ సైనికోద్యోగులు చేసిన సూచనలను మంత్రివర్గం ఆమోదించింది.

ఇరాక్ ఆయుధాలు దొరికినట్లు ఫోటోలు

సిరియాలోనికి పంపగా దొరికిన ఇరాక్ ఆయుధాల ఫోటోలను సిరియా పత్రికలు ప్రచురించాయి. వీటిలో టాంకులను జాకెంచేసే కత్తుళ్ళు, మరుతుపాకులు, రైఫిల్స్ వున్నాయి. ఈజిప్టుకు అండగా సిరియా సైన్యాలు ఉన్న సమయంలో ఈ ఇరాక్ ఆయుధాలు పట్టుబడ్డాయని ఒక అధికారి అన్నాడు.

సిరియాలోనికి తాను ఆయుధాలను గాని, సైన్యాన్ని గాని పంపలేదని నిన్నటి ఇరాక్ ప్రకటించింది.

సిరియా, జోర్డాన్‌ల సరిహద్దులలో ఇజ్రాయిల్ సైన్యాలను కేంద్రీకరిస్తోందని సిరియా విదేశాంగమంత్రి మరల హామర్ షెల్డ్‌కు తెలిపారని తెలుస్తోంది.

స

సైన్సు ప్రదర్శనలు

డాక్టరు భగవంతం విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 25: సైన్సు ప్రదర్శనలను ఏర్పాటుచెయ్యడం ఆనాటి విశ్వవిద్యాలయం కార్యక్రమాలలో భాగ్యవంతంగా ఉండాలని సైన్సు కళాశాలలో ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టరు ఎస్. భగవంతం అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా చెప్పారు: "విద్యార్థులు కానివారికికూడా శాస్త్ర విజ్ఞానాన్ని అందజేయడం ఇటువంటి ప్రదర్శనాల ఉద్దేశం. అందువల్ల సిద్ధాంతాలను వివరించి విషయాలను తెలియచెప్పే ప్రదర్శనలను ఏర్పాటు చేయడం అవసరం. ఈ ప్రదర్శనను ఏర్పాటుచేసినవారిని అభినందిస్తున్నాను. ఆధునిక ప్రయోగాలనుకూడా విద్యార్థులకు చక్కగా తెలియచేసేందుకు వీలుగా సైన్సుబోధన జరగాలి."

అతిథులకు శ్రీ రామారావు స్వాగతం చెప్పారు. శ్రీ కె. వి. రామలింగారెడ్డి వందన సమర్పణ చేశారు.

విమానాల సంస్థ ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 25: ఉద్యోగాలలో నుంచి తొలగించదలచిన పట్టు వీరంపేటలోని వైమానిక కళాశాల విమానాల శిక్షణ విభాగంలోని 250 మంది ఉద్యోగులకూ ఇచ్చిన ఉత్తరువులను ఉపసంహరించుకోవలసిందిగా నిన్న ఇక్కడ జరిగిన సభలో విజ్ఞప్తి చేశారు. సుమారు పెయ్యిమంది ఉద్యోగులు సభకు వచ్చారు.

సభకు ముందు పెద్ద ఊరేగింపు జరిగింది. తొలగింపు ఉత్తరువులను ఉపసంహరించి, విమానాల సంస్థ ప్రస్తుతం వ్యవహారాలను విచారణ జరిపించదలచినందిగా విజ్ఞాపనాలు చేశారు. అఖిలభారత విమానాల సంస్థ పనివారి సంఘం సర్వసభ్య సమావేశం ఈనెల 29 న ఇక్కడ జరుగుతుంది. ఇకముందు ఉద్యోగులు చేయవలసిన కృషి ఆ సమావేశంలో నిర్ణయిస్తారట.

ఈ సంస్థను బెంగుళూరులోని హిందూస్థాన్ విమానాల సంస్థ తన నిర్వహణలోకి తీసుకొన్నదికనుక 1957 జనవరి మొదటితేదీనుంచీ ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ఈనెల 21 న నోటీసు 250 మందికి ఉత్తరువులు జారీ చేశారు.

అభివృద్ధికి సహాయపడండి

స్త్రీలకు శ్రీమతి త్రివేదీ విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 25: మహిళలు చిన్న చిన్న మొత్తాలుగా డబ్బు నిలవచేసే కార్యక్రమాన్ని జయప్రదంచేయడం ద్వారా అభివృద్ధి పనులకు సహాయపడవలసిందిగా ఈనెల 30 న రాజభవనంలో జరిగిన సమావేశంలో మహిళలకు శ్రీమతి త్రివేదీ విజ్ఞప్తిచేశారు. పేరా పంథాల కార్యకర్తలు పంథాల ప్రతినిధులూ సుమారు 75 మంది సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ఉద్దేశాలను శ్రీమతి జ్ఞానకుమారి హెడా వివరించారు.

మహిళల ఆదాయ సేకరణ కార్యక్రమానికి ఇటీవల ఏర్పడిన సలహా సంఘం సంగతి సమావేశానికి శ్రీమతి త్రివేదీ ఎరుకపరచారు. ఇంతవరకూ జరిగిన కృషిని వివరించి హాంఫీ శ్రేయస్సుతి పంథాల కృషితో సహకరించదలచిందిగా కార్యకర్తలకు శ్రీమతి త్రివేదీ విజ్ఞప్తిచేశారు.

జాతీయాదాయ సేకరణ కార్యక్రమ సహాయసంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి హేమవతి, ప్రాంతీయాధికారి శ్రీ జగన్నాథాచారి, సంకల్పులు శ్రీ మహీది నవాజ్ ముందుముల నరసింగరావు, శ్రీయుతులు పద్మావల్కర్ ఎ. జి శాయుడుకూడా ప్రసంగించారు. శ్రీమతి హెడా వందన సమర్పణ చేశారు.

నిపుణుల కొరత

మంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 25: తగినంతమంది హాంకేతిక నిపుణులను తయారుచేయడానికి ప్రభుత్వం ఉన్నచిక్కులను తొలగించవలసిందిగా పరిశ్రమలమంత్రి శ్రీ బల్లూరి బసవరాజు విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి రాధాబాయ్ పర్నీట్కర్ వైద్యపాఠశాల ద్వితీయ వార్షికోత్సవానికి అధ్యక్షతవహించిన మంత్రి పై విజ్ఞప్తి చేశారు.

ఈ పాఠశాలకు శ్రీమతి పర్నీట్కర్ రు 30 వేలు విరాళంగా ఇచ్చారు. ఆంధ్రలో ప్రస్తుతం 32 వేలమంది వైద్యులు అవసరమని పాఠశాల పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ శ్రీధరబాయిజీ వివరించారు. పాలకు వైద్యకళాశాలల్లోనూ కలిపి పాలకు 200 మందికంటే ఎక్కువమంది శిక్షణపొందే అవకాశం లేదన్నారు.

ఆసుపత్రి ఒకదానిని డాక్టరు వి వి పటాంకర్ ప్రారంభిస్తారని చెప్పారు.

గవర్నరు, శ్రీమతి వేదీ భూమ్యాదాయ శాఖమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పండితులను పంపించారు. శ్రీ సుందరం వందన సమర్పణచేశారు.

హైదరాబాదులో జరిగిన సమ్మె

పనివారి కోర్కెల పరిశీలన

హైదరాబాదు నవంబరు 25: అక్టోబరులో నగరంలో 25రోజులు జరిగిన పనివారి సమ్మెకు సంబంధించిన సమస్యలన్నింటిని కార్మికశాఖ కమీషనరుతో హైదరాబాదు మజ్దూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. ఎస్ మహాదేవ్ సింగ్ చర్చించాలని కార్మిక నాయకులతో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జరిపిన చర్చలలో చివర ఫలితంగా నిర్ణయించారు.

అక్టోబరులో 25 రోజులు నగరంలో సమ్మెజరిగింది. ముఖ్యమంత్రి కలిపించుకోగా సమ్మెను విరమించారన్న సంగతి పాఠకులకు తెలిసిందే.

శ్రీ మహాదేవ్ సింగ్‌తో సంప్రదింపులు జరిపిన తరువాతి ప్రభుత్వానికి కార్మికశాఖ కమీషనరు నివేదిక పంపిస్తారు. శ్రీ సింగూ ఆయన అనుచరుల సమక్షంలో ఆ నివేదికను ముఖ్యమంత్రి, కార్మికశాఖ కమీషనరూ పరిశీలిస్తారు.

విన్న జరిగిన చర్చలలో ముఖ్యమంత్రి, నీటిపారుదల సౌకర్యాల శాఖమంత్రి కార్మికమంత్రి, శ్రీయుతులు వి. ఎస్. మహాదేవ్ సింగ్, గోవిందాచారి, శ్రీ రాజారావు పాల్గొన్నారు.

పనివారి కళాశాలకు సహాయం చేసి, చేతివాల నిర్వాయక సంఘం నివేదిక పరిశీలనకు ఇప్పుడు నియమించిన ఇద్దరు సభ్యుల పంథాన్ని వ్యాయాధికారులుగల ఒక ఒక సభ్యుడుంటే ట్రిబ్యునల్‌గా మార్చిందనుని ఈ చర్చలలో మంత్రులకు శ్రీ మహాదేవ్ సింగ్ వివరించారు. సమ్మెకాలానికి పనివారికి వేతనాలు ఇవ్వాలని కూడా కోరారు.

పత్రికల ప్రతినిధులకు శ్రీ సింగ్ ఇట్లా చెప్పారు:

"వివాదాల పరిశీలనకు సంఘాలను నియమించే పద్ధతి మజ్దూర్ సంఘానికి ఆమోదయోగ్యంకాదు ఎందుచేతనంటే సంఘంచేసేది సిఫార్సులు మాత్రమే. ప్రభుత్వం వాటిని ఆమోదించవచ్చు లేదా తోసివెయ్యవచ్చు. అదీకాక సంఘం రహస్యంగా విచారణ జరుపుతుంది. వారి సిఫార్సులను విధిగా ప్రభుత్వం ప్రకటించాలన్న నిబంధనేమీ లేదు."

"ట్రిబ్యునల్ సంగతి అట్లాకాదు. ట్రిబ్యునల్ చెప్పేతీర్పు న్యాయస్థానం ఇచ్చే తీర్పువంటిదికి అవుతుంది. అందువల్ల ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలూ, తదితర సంస్థలలోని పనివారి చేతివాల స్థితిగతుల పరిశీలనకు ట్రిబ్యునల్‌ను నియమించవలసిందిగా మజ్దూర్ సంఘం కోరింది.

తెలివిగల వారికి విద్యాసముపార్జన సహాయం

భారతప్రభుత్వ పథకం

హైదరాబాదు, నవంబరు 25 తెలివిగల పేద విద్యార్థులు విశ్వవిద్యాలయం, సాంకేతిక శిక్షణా కేంద్రం, వృత్తి విద్యాకేంద్రాలలో విద్యనేర్చుకునేందుకు సహాయపడే పథకం ఒకదానిని భారత ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ పథకం ప్రకారం స్కూల్ ఫైనలు, మెట్రిక్యులేషన్, సీనియర్ కేంబిడ్జి పరీక్ష, ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు, అతర్వాత (భారతదేశంలో) విద్యాభ్యాసం చేసేందుకు ప్రభుత్వం విద్యాసముపార్జన వేతనాలను ఇస్తుంది. ప్రథమ శ్రేణి అనే పద్ధతిలేని పరీక్షలలో నూటికి 60 మార్కులు వచ్చే విద్యార్థులకు ఈ సహాయం ఇస్తారు. 1955-56 ఆఖరుకు జరిగే పరీక్షలలో పేద విద్యార్థులు చివర మార్కులు వచ్చే పేద విద్యార్థులకు 1956-57 లో ఈసహాయం లభిస్తుంది. ఇవ్వవలసిన మొత్తం విద్యాసముపార్జన వేతనాలలో నూటికి 10 వంతులు సాంకేతిక శిక్షణ పొందదలచిన సాంకేతిక శిక్షణా కేంద్రాలవి కార్మికుల పిల్లలకు కేటాయించారు. ఆతరగతి నుంచి సహాయం పొందడానికి అవసరమైన యోగ్యతలున్న విద్యార్థులు లభించకపోతే మిగతా పారిశ్రామిక పంథాలలోని కార్మికుల పిల్లలకు ఈ సహాయం ఇస్తారు.

ప్రభుత్వం గుర్తించిన, కేంద్ర సహాయం ఇచ్చే విశ్వవిద్యాలయాలూ, వాటి అనుబంధ కళాశాలలూ, సాంకేతిక శిక్షణా కేంద్రాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణలోని విద్యాబోధనలలో పేటి పైనా పథకం ఈసహాయం పొందే విద్యార్థులు చేరి చదువుకోవచ్చు.

గిరిజన సంక్షేమ కార్యాలయం ఖైరతాబాదులో ఏర్పాటు

హైదరాబాదు, నవం 25: ఖైరతాబాదులో ఇదివరకు జల విద్యుచ్ఛక్తి శాఖ పర్యవేక్షణ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం ఉన్న భవనంలో గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు కార్యాలయం ఏర్పాటు చేశారు.

ముఖ్యకార్యాలయం రోడ్డులో సి. బి. ఎస్. 4 వ నెంబరు భవనంలో మహిళా సంక్షేమశాఖ డైరెక్టరు కార్యాలయాన్ని, సి. బి ఎస్. 79 వ నెంబరు భవనంలో ప్రభుత్వ సీనియర్ అనువాదకుని కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.

హైదరాబాదు (బేగంపేట) విమానాశ్రయంలో డా॥ బూర్గుల రామకృష్ణరావుకు వీడ్కోలు దృశ్యాలు.



ఆంధ్రప్రదేశ్ మంత్రులతో శ్రీ రామకృష్ణరావు.

డా॥ రామకృష్ణరావు ముఖ్యమంత్రిగా ఉండగా అనేక సందర్భాల్లో ఫొటోలు తీసిన శ్రీ కూపర్ వారికి ఫొటోలను బహూకరిస్తున్నారు.

రామకృష్ణరావు దంపతులు—(హోగ్రాఫ్)

హైదరాబాదు సహకార సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కోదాటి నారాయణరావు (ఇటీవల జరిగిన సహకార మహాసభలో) ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం సమర్పిస్తున్నారు.

ఉద్యోగుల పిల్లలకు విద్యా సౌకర్యాలు

ప్రభుత్వ ఆదేశం

హైదరాబాదు, నవంబరు 25.—ముదరాసు, కర్నూలు, గుంటూరుల నుంచి ఇక్కడికి వచ్చిన ఉద్యోగుల పిల్లలకు అవసరమయిన సౌకర్యాలన్నీ ఏర్పాటుచేయవలసిందిగా విద్యాసంస్థల ప్రధానాధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఒకవేళ ఏ పాఠశాలలో సౌకర్యత విద్యార్థులను చేర్చుకోడానికి తగినంతమేటు లేకపోతే విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయానికి కంటే ఆ సంగతిని తెలియచెయ్యాలని ఆదేశించారు. ఇక్కడికి బదిలీఅయి వచ్చిన ఉద్యోగుల పిల్లల చదువుకు ఎటువంటి అసౌకర్యమూ కలిగింద వద్దని ఆదేశించారు.

వెనుక బడిన జాతులలో మరికొన్ని కులాల చేరిక

హైదరాబాదు, నవం 25: సాంఘిక సంక్షేమశాఖ తయారుచేసి పట్టీలో పెరికెబలిజ, పురగిరి క్షత్రియ కులాల వారినీ, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలలో అక్కడక్కడ నివసిస్తున్న పత్రికులంవారినీ పనికబడిన జాతులవారుగా పరిగణించి చేర్చవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది.

కంచుపాత్ర కర్మాగారాల యజమానులు

కాకినాడ, నవంబరు 28. గుడిసెలకు ముఖ్యంగా కిల్జబొగ్గు కొరవడినంతగా లభించనందువల్లనూ, తి యా రైవ సరుకు పక్షమంగా అమ్ముడు కాకపోవటంవల్లనూ ఇకమీదట తి మ కర్మాగారాలను వారంలో 5 రోజులు మాత్రమే పనిచేయించాలని కంచుపాత్ర పరిశ్రమల యజమానులు ఇటీవల తీర్మానించారు.

కార్మికులకు జీతాలు ఇచేటప్పుడు వారానికి 1½ రోజుల జీతం ఇవ్వవక్కరలేదని కూడా వీరు నిశ్చయించుకున్నారు.

కార్మికులు ఈమధ్య ముందుగా తెలియ జేయకుండానే రెండుమూడు రోజుల పాటు పనికి రాకపోయారు. మధ్యవర్తులు మరికొన్ని రాజీమార్గాలు పనిచేస్తున్నారు.

ప్రణాళికద్వారా మేలు

ప్రజాసోషలిస్టు విమర్శ

లెంగుళూరు, నవంబరు 24: ఇప్పుడు వున్న విధంగానే రెండో పంచవర్ష ప్రణాళికను వుంచి, అమలుపరిస్తే ప్రజలకు మేలు ఏమాత్రమూ జరగదని ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేడు తీర్మానించింది.

ఇప్పుడువున్న పద్ధతి కొనసాగితే దేశానికి మేలు జరగదు. సాధారణజనానికి లాభంలేదు. ఇవి అన్నీ జరగాలంటే ఈ ప్రణాళికను పూర్తిగా మార్చాలిఅని వీరు ఈ తీర్మానంలో అన్నారు.

ఈతీర్మానాన్ని అనుసరించి ఈ ప్రణాళికను ఇప్పుడువున్న విధంగానే అమలుజరిపితే 5 ఏళ్లు వెనక్కిపోవటమే కాక పెట్టుబడిదార్లు బలపడిపోతారు ఆర్థికరంగంలో పెద్ద పెట్టుబడిదారీ గుత్తివ్యాపారం పెరిగిపోతుంది. పెట్టుబడిదార్ల ఆదాయం, విధూతిబహ్మాండంగా పెరిగిపోతాయి

ప్రభుత్వం ఎన్నైజనుంకాలను విధించడాన్ని గూర్చి కూడా వీరు ఈ తీర్మానంలో విమర్శించారు. ఈరకం సుంకాల భారాన్ని అంతా ప్రజలే భరించవలసి వుంటుంది గాబట్టే ఇవి సోషలిసు సుంకాలు కావు అన్నారు. వీటికి బదులు ఆధిక లాభాలమీద పన్ను, పెట్టుబడి అర్జనల పన్ను మొదలైన మార్గ సుంకాలను విధించాలని సూచించారు.

ఈప్రణాళికలో వ్యవసాయిక ఆర్థికతను గూర్చి ప్రపంచ లేకపోవడం పెద్ద లోపం అని ప్రజాసోషలిస్టు కార్యవర్గం భావిస్తున్నది ఈవ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం ఇందులో ఉదాసీనంగా చూస్తున్నట్లు కూడా వీరు భావిస్తున్నారు అటూగే చిన్న పరిశ్రమల ద్వారాను కుటీర పరిశ్రమల ద్వారాను జనపదాలను పారిశ్రామికం చేయడం విషయంలో కూడా ఈ ప్రణాళిక ఉత్సాహరహితంగా కన్పిస్తున్నదని అన్నారు.

రెండో ప్రణాళికలో సోషలిసుపద్ధతి సమాజాన్ని సృష్టించడం లక్ష్యంగా చెప్పినా, అది నిజంగా కనపడేదని ప్రణాళికను పరీక్షించడానికి ప్రభుత్వం హాంఫిక-పెట్టుబడిదారీ సమాజాన్ని సృష్టించాలని ప్రతిపాదిస్తున్నట్లు వ్యక్తం అవుతోంది. ఈ తీర్మానం తెలుపుతున్నది. ఇటువంటి సమాజంలో సోషలిజం ఎప్పుడూ తర్జిల్లదని స్పష్టం చేస్తున్నది.

ఈ తీర్మానంలో లోటు ఆర్థిక విధానం ఖండించబడింది. ఇంకువల్ల ద్రవ్యోల్బణం అధికం అయి, నీటికు, బిక్కికి జీవితం కష్టమైపోతుంది. అంతేగాక ప్రణాళిక ఖర్చులు పెరుగుతాయి. దాని అమలు కష్టమైపోతుంది అని వీరు అంటున్నారు.

ఈ ప్రణాళికలో నిరుద్యోగాన్ని నిర్మూలించ గలమన్న ప్రభుత్వం మాటలు కూడా తీర్మానానికి విరుద్ధమే ఈ తీర్మానం అంటున్నది. పైగా ఈ ప్రణాళిక కాలంలో నిరుద్యోగం విధిగా అధికమై తీరుతుందని జాడిస్తున్నది. ఈప్రణాళికల్ల రైతులకు ఎంత మాత్రం మేలు జరగదు అన్న మాట కూడా ఇందులో వుంది.

ఆంధ్రప్రదేశ్ ముస్లిముల సభ

నెల్లూరు, నవంబరు 22. ఆంధ్రప్రదేశ్ ముస్లిముల మహాసభ డిసెంబరు 9 న ఇక్కడ జరుగుతుంది. మద్రాసు ఎగువ సభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. యం. అల్లా పిచ్చై అధ్యక్షత వహిస్తారు. శ్రీ మెహదీనవాజ్ ప్రారంభిస్తారు కన్నే ఎన్నికలలో కాంగ్రెసుకు ముస్లిముల సహకారం సంపాదించడమే యీసభ లక్ష్యమని తెలుస్తున్నది.

భారతదేశంలోనూ ఈజిప్టు స్థితి వస్తుంది!

జమ్మికుంట, నవంబరు 24: ఆంధ్ర సోషలిసుపార్టీ మొదటి మహాసభ ప్రారంభిస్తూ డా॥ రామ్ మనోహర్ లోహియా, ఎప్పుడో అప్పుడు దేశంలో ఆర్థిక ప్రతిష్టంభనం ఏర్పడుతుందని, అది ఏర్పడ్డప్పుడు ఈజిప్టులోలాగా విదేశాలవారు దేశీయ వ్యవహారాలలో ప్రవేశం పెట్టుకుంటారని, దేశం విప్లవం తిప్పకుండా వస్తుందని, అది శాంతియుతంగా పాశ్చాత్యులు అన్ని రాజకీయ శక్తులు దూరవలసివున్నదని కొన్ని రాజకీయ జోస్యాలు చెప్పారు.

శ్రీ పి.వి.జి. రాజు ఈసభలో మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ పరిపాలనా తగాదాలను అర్థంలేనివిగా ఖండించారు. ఆంధ్రదేశంలో పరిపాలన సరిగా సాగడంలేదన్నారు.

డా॥ లోహియా దేశంలోని రాజకీయ పక్షాలలో పట్టు వున్నదని, దీన్ని కడిగివేయడానికి రాజకీయ శక్తుల సంఘాన్ని ఏర్పాటు చేయడం మంచిదని సూచించారు. ఈసంఘం పనులు రెండు. (1) రాజకీయ పక్షాల పక్షత్వాన్ని గూర్చి తిరిగి చెయ్యడం (2) ప్రతి పార్టీ చేసిన తీర్మానాలనుగురించి వాటిని అది ఎన్ని పార్టు ఉల్లంఘించాయో దాన్ని గురించి ప్రజలకు తెలియ చెప్పడం ఈ రెండు పనులు ఈ సంఘం చెయ్యాలి అన్నారు.

రాజమండ్రిలో చౌకదుకాణాలు

రాజమండ్రి, నవంబరు 28: పట్టణంలో రెండు చౌకదుకాణాలు ఏర్పాటుచేశారు. కేరు అ7½లకు అమ్ముతున్నారు. విడిగా మార్కెట్లో కందిపప్పు కిలో 2.8.0 చొప్పున అమ్ముతున్నారు (4 కేజీలు) బస్తాకు 60 అమ్ముతోంది.

స్వచ్ఛమైన చల్లని కాంతి- తక్కువ ఖర్చుకే!

ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ లైటు కండ్లకు హాయి నిచ్చు ననుట నబలే. దాని చల్లని కాంతి కండ్లకు విశ్రాంతి నిచ్చి, శ్రమలేకుండా చేయును. అదంతా చాల తక్కువ ఖర్చులోనే! ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ లాంపులు మామూలు (ఫిలమెంటు) లాంపు కన్నా అదే కరెంటుకు మూడింత లెక్కువ కాంతి నిచ్చును. నేడే ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ లైట్లను మీయింట అమర్చుకోండి!



ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ దీపాలు సగటున 7500 గంటలు పని చేయును మీ ఇంట ఫిలిప్సను అమర్చుకోండి.

ఫిలిప్స్

'టి ఎల్' ఫ్లూరెసెంట్ లాంపులు & ఫిట్టింగులు

— మీకు కోరిన వెలుగు నిచ్చును.

మీ ఇంట ఫ్లూరెసెంటు దీపాలను అమర్చుకొని వాడుటట్లో తెలుపమని మీ స్థానిక ఫిలిప్స్ లాంపుల డీలరును అడగండి లేదా వ్రాసి తెలుసుకొండి. వలహాను మీరు వుచితముగా నిర్మొగమాటముగా పొందండి.

PHILIPS

బ్రాంచిలు: కలకత్తా • మద్రాసు • బొంబాయి • ఢిల్లీ • లక్నో • కాన్పూర్ • పాట్నా • బెంగుళూరు



మీ మోటార్ కారు ఏచేతదైనా సరే...

మీరు ఎంతోమంచిపనిని పొందెదరు

అమోకో ఇంజన్ లూబ్రిటెక్షన్‌తో

ఈ ప్రీమియమ్ మోటార్ ఆయిల్ అరుగుదలను ఆరంభించక ముందే నిరోధించును అన్ని విధముల సర్వీసునందునూ మీ ఇంజన్‌యొక్క కదిలే భాగముల మధ్య ముఖ్య లూబ్రికేషన్ పొరను నిలువు కొనుటకు మీరు కాల్‌టెక్స్ ఆర్ పి ఎమ్. పై నాధారపడవచ్చును. ప్రత్యేక అదనపు పదార్థాలు కీయమును తుప్పు తినివేయుటను నిరోధించును; శోధక పదార్థాలు మీ ఇంజన్‌ను జిడ్డు, వార్నిస్, బురద మరియు బొగ్గు మసి బారినుండకాపాడును.

కాల్‌టెక్స్ అర్.పి.ఎమ్.

CALTEX RPM

ది ప్రీమియమ్ హెచ్ డి మోటార్ ఆయిల్‌ను ఉపయోగించుడు

కాల్‌టెక్స్ పెట్రోలియమ్ ప్రాడక్ట్స్

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S Radha Krishna, at The Andhra Patrika Press, No. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.